ప్రజాశక్తి

మంగళవారం 11 మార్చి 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

రైతుల గోడు వినండి

- పంటలకు మద్దతు ధర కల్పించండి
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి
- కాంట్రాక్టర్లకు, నేతలకు మేలు చేసేందుకే బనకచర్ల
- రైతుసంఘాల నాయకుల విమర్శ
- వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట భారీ ధర్నా

రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ సునీతకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

వేదికపై సమస్యలకు సంబంధించిన ప్లకార్డులను ప్రదర్శిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో ఈ ఏడాది అన్ని రకాల పంటలకు ధరల్లేక రైతులు అల్లాడుతుంటే కూటమి ప్రభుత్వం కనీసం పట్టించుకోవడంలేదని, కేవలం ప్రజలను మభ్య పెట్టే కార్యక్రమాలతో సరిపెడుతోందని రైతు సంఘాల నాయకులు ధ్వజమెత్తారు. అఖిల భారత రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపుమేరకు గుంటూరులోని చుట్టుగుంట వద్ద గల రాష్ట్ర వ్యవసాయ కార్యాలయం ఎదుట రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభకు రైతుసంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు అధ్యక్షత వహించారు. అఖిల భారత రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ స్థాపించిన టిడిపి ఒకప్పుడు రైతుల తరుపున పోరాడేదని, ఎన్‌టిఆర్ రైతుల కోసం కేంద్రంతో కొట్లాడేవారని, అయితే ఇప్పుడు సిఎం చంద్రబాబు రైతుల తరుపున కేంద్రం వద్ద పోరాటమే చేయకుండా మోడీ చూసి నేర్చుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఈ చర్యలతో తెలుగు జాతి పరువు పోతుందన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అత్యంత ముఖ్యమైన గుంటూరు ఛానల్, వరికపూడిశెల ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్లకు గోదావరి నీరు తెస్తాననడం శోచనీయమన్నారు. గోదావరి నీటిని నాగార్జున సాగర్ కుడిఎడమ కాల్వలకు వినియోగించి శ్రీశైలంకు వచ్చే 80 టిఎంసీల నీటిని పూర్తిగా రాయలసీమకు వినియోగించాలని సూచించారు.

ఏపీ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఝాన్సీ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతులను, గిరిజనులను ఏమాత్రం పట్టించుకోవడం లేదని, పంటలకు మద్దతు ధరలను విస్మరించాయని విమర్శించారు. మతతత్వ విషయాలను తెరపైకి తీసుకువచ్చి ప్రజల జీవన విధానం అభివృద్ధికి ఏమాత్రమూ దృష్టి సారించడం లేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధారణ ప్రజల అభ్యున్నతిని పట్టించుకోవడం లేదని, పి4 విధానం పేరుతో ప్రజలను మభ్యపెడుతోందని చెప్పారు. రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ రైతుల వద్ద ఇప్పటికీ ధాన్యం నిల్వలున్నాయని, వీటిని కొనుగోలు చేయకుండా మంత్రి నాదెండ్ల

▶ 2లో

మాట్లాడుతున్న సిఐటియు, అంగన్వాడీ యూనియన్ నాయకులు

నిర్బంధంపై ఉన్న శ్రద్ధ హామీలపై పెట్టండి

చలో విజయవాడకు వెళ్లకుండా నిర్బంధంపై యూనియన్ ఆగ్రహం

సమస్యలను పరిష్కరించాలని డిమాండ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా, గుంటూరు

తమ సమస్యల పరిష్కారం కోసం ముందస్తు అనుమతితో శాంతియుతంగా చలో విజయవాడకు సిద్ధమైన అంగన్వాడీలపై ప్రభుత్వం నిర్బంధాలకు పాల్పడడంపై పెట్టిన శ్రద్ధ హామీల అమలుపై పెట్టాలని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ కోరారు. నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో అంగన్వాడీ వర్కర్స్ – హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కెపి మెటిల్డాదేవి, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారితో కలిసి సోమవారం విలేకర్లతో మాట్లాడారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, వేతనంతో కూడిన మెడికల్ సెలవులు 3 నెలల ఇవ్వాలని, తదితర డిమాండ్లపై యూనియన్ చలో విజయవాడకు పిలుపునిచ్చిందని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు మహిళలను ఆకాశానికి ఎత్తిన ప్రభుత్వం అంగన్వాడీల చలో విజయవాడను అడ్డుకుని మహిళా దినోత్సవ స్ఫూర్తిని నీరుగార్చిందన్నారు. ప్రతినెలా చివరి వారంలో నిర్వహించే ప్రాజెక్టు సమావేశాలను ధర్నా నేపథ్యంలో ఎన్నడూ లేని విధంగా 10వ తేదీన ఏర్పాటు

▶ 2లో

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్.. వెనక ముసుగుల్లో నిందితులు

బిఇడి ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో 10 మంది అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బిఇడి పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రం లీకేజి కేసులో 10 మందిని పెదకాకాని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఈ మేరకు వివరాలను గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ కథనం ప్రకారం... ఈనెల 7వ తేదీన జరిగిన 'పర్‌స్పెక్టివ్ ఇన్ చైల్డ్ డెవలప్మెంట్' ప్రశ్నాపత్రం పరీక్షకు అరగంట ముందే సోషల్ మీడియాలో రావడంతో వర్సిటీ ఎగ్జామినేషన్ కో–ఆర్డినేటర్ మన్నవ సుబ్బారావు పెదకాకాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిఐ నారాయణ స్వామి దర్యాప్తు చేయగా ఒరిస్సాకు చెందిన నలుగురు బిఇడి కోచింగ్ సెంటర్స్‌ను పెట్టుకుని, పలువురితో పరీక్షలను రాయిస్తూ, వారికి ఎక్కువ మార్కులు వచ్చేలాగా చేయడం కోసం ప్రశ్నాపత్రం లీక్ చేసినట్టు తేలింది. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచి తద్వారా ఎక్కువ మందిని తమ కోచింగ్ సెంటర్ వైపు ఆకర్షించు నిమిత్తం వినుకొండ శ్రీ వివేకానంద కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సంస్థ కరస్పాండెంట్ డైరెక్టర్ సయ్యద్ రఫీక్ అహ్మద్ అనే వ్యక్తితో ఒప్పందం కుదుర్చుకుని, ఆ సంస్థ ద్వారా విద్యార్థులను బిఇడి పరీక్షలు రాయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 7న ప్రశ్నాపత్రాన్నీ లీక్ చేసి వాటిని సామాజిక మాధ్యమం ద్వారా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వారికి పంపించారు. ఈ కేసులో వినుకొండలోని శ్రీ వివేకానంద కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సంస్థకు చెందిన వారిని, ఒరిస్సాకు చెందిన వారిని మొత్తంగా 10 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో సయ్యద్ రఫిక్ అహ్మద్, దుపాటి సురేష్ కుమార్, ధార స్వర్ణరాజ్, సంతోష్ కుమార్ సాహు, బిష్ణు ప్రసాద్ పాత్రో, సుకాంత్. బెహెరా, పురుషోత్తం ప్రదాన్, ధీరేన్ కుమార్ సాహు, ప్రియబ్రత్రో గోడయ్, మిలాన్ తష్టి ఉన్నారు. నార్త్ డిఎస్‌పి మురళీకృష్ణ ఆధ్వర్యంలో సిఐ నారాయణ స్వామి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు గంజాయి విక్రేతలు అరెస్టు

కిలోన్నర సరుకు స్వాధీనం

ప్రజాశక్తి – తెనాలి

తహశీల్దార్ సమక్షంలో పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితులు

గంజాయితో ఇద్దరు యువకులు పోలీసులకు సోమవారం పట్టుబడ్డారు. దీనిపై పోలీసుల వివరాల ప్రకారం.. స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంగానమ్మపేట మున్సిపల్ ఆఫీస్ వద్ద గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న సిఐ రాముల నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. కఠెవరం గ్రామానికి చెందిన నీలకంఠ కృష్ణమూర్తి అలియాస్ కృష్ణ, నీలకంఠ ప్రభుకుమార్ అలియాస్ ప్రభును గుర్తించి, అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి కిలోన్నర గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కృష్ణమూర్తి తల్లిదండ్రులు మనస్పర్థలు కారణంగా వేరువేరుగా ఉంటున్నారు. తల్లి తెనాలిలో ఉంటుండగా తండ్రి కఠెవరంలో ఉంటున్నాడు. తండ్రితో కలిసి ఉంటున్న కృష్ణ అదే గ్రామంలోని పెదనాన్న కొడుకు ప్రభుతో గంజాయికి బానిసలయ్యారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరం గ్రామానికి చెందిన మల్లవరపు పృథ్వీతో వీరిద్దరికీ పరిచయం ఏర్పడింది. కృష్ణ, ప్రభు కుమార్ ఇద్దరూ గంజాయికి అలవాటు పడిన నేపథ్యంలో గంజాయి విక్రయం ద్వారా ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని వారిని పృథ్వీ ఆకట్టుకున్నాడు. పృథ్వీ వద్ద కిలోన్నర గంజాయిని తీసుకున్న కృష్ణ, ప్రభుకుమార్ దానిని విక్రయించే క్రమంలో పోలీసులకు పట్టుబడ్డారు. విషయాన్ని తహశీల్దార్ కెవి గోపాలకృష్ణకు సిఐ వివరించారు. ఘటనా స్థలానికి చేరుకుని తహశీల్దార్ సమక్షంలో నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

రంజాన్ సమయాలు

ఇఫ్తార్ : 6.22 (మంగళవారం - సాయంత్రం)

సహర్ : 5.02 (బుధవారం - ఉదయం)

బిసి భవన్‌ను పూర్తి చేయండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో బిసి భవన్‌ను పూర్తిచేయాలని, బిసి స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేయాలి ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. సోమవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బిసి సంక్షేమం పై జరిగిన చర్చలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రసంగించారు. గత పాలకుల కక్ష పూరిత, అసమర్థత విధానాల వలన బిసిల సంక్షేమం మరుగున పడిందన్నారు. గతంలో బిసిలు కుల వత్తులకే పరిమితం అయ్యారని, అయితే వారిని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగటానికి టిడిపి కృషి చేసిందన్నారు. నిరుద్యోగులు అధికంగా ఉన్న గుంటూరు పశ్చిమలో బిసి స్టడీ సర్కిల్ ఎంతో అవసరం అన్నారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మెల్లెంపూడి గ్రామానికి చెందిన వేణుగోపాల్‌రెడ్డి, కామినేని వెంకటరమణ అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. గ్రామానికి చెందిన టిడిపి నాయకులు లబ్ధిదారులైన వేణుగోపాలరెడ్డికి 1,16,500, కామినేని వెంకటరమణకు 99 వేల 736 చెక్కులను టిడిపి నాయకులు సోమవారం అందించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు పఠాన్ కాసింఖాన్, టిడిపి గ్రామ అధ్యక్షులు షేక్ నాగుల్, తెలుగు యువత నాయకులు షేక్ కాసింబాబు, సీనియర్ నాయకులు బొమ్మరెడ్డి కోటిరెడ్డి, తెలుగు మహిళా నాయకులు సొంటి కళ్యాణి, బీసీ సంఘం నాయకులు కాటూరి పావని పాల్గొన్నారు.

ఎయిర్‌టెల్ రిటైల్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎయిర్ టెల్ నూతన షోరూమ్‌ను సోమవారం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ఎయిర్ టెల్ ఆంధ్రా, తెలంగాణ జనరల్ మేనేజర్ ప్రసాద్ బాబుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ జోనల్ మేనేజర్ శ్రీరామ్ కుమార్, మంగళగిరి షోరూం ఇంచార్జ్ వెంకట కృష్ణ, సిపిఐ నియోజకవర్గ, పట్టణ కార్యదర్శులు చిన్ని తిరుపతయ్య, అన్నవరపు ప్రభాకర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

నిర్బంధంపై ఉన్న శ్రద్ధ హామీలపై పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

చేశారని, సమావేశానికి అంగన్వాడీలతో పాటు హెల్పర్లు కూడా రావాలని హుకుం జారీ చేశారని చెప్పారు. అయినా కొందరు అంగన్వాడీలు విజయవాడ మహా ధర్నాకు వెళ్లడం పోరాట స్ఫూర్తికి నిదర్శనమన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో 42 రోజుల సమ్మె సందర్భంగా అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తమకు మద్దతిచ్చారని, తాము అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారం చేపట్టి 9 నెలలైనా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించలేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు, హామీల సాధనకు, రాజకీయ వేదికలపై దశల వారీగా పోరాటాలు చేస్తామని ఉద్ఘాటించారు.

ఇదిలా ఉండగా చలో విజయవాడ కార్యక్రమానికి అంగన్వాడీలు వెళ్లకుండా అడ్డుకోవడానికి గుంటూరు నగరంలోనూ చాలాచోట్ల నాయకులకు పోలీసులు నోటీసులిచ్చినట్లు యూనియన్ నాయకులు దీప్తి మనోజ తెలిపారు. సెక్టార్ మీటింగ్ పెట్టాలని, మీటింగ్లో రకరకాల ట్రైనింగ్ ఇవ్వాలంటూ పీడీ ఆదేశించినట్లు అధికారుల నుండి చాలా ఒత్తిడి వచ్చిందని, బెదిరింపులు కూడా వచ్చాయని తెలిపారు. అయినా అంగన్వాడీలు అదరక బెదరక విజయవాడ చేరుకున్నారు. గుంటూరు జిల్లా నుండి 1200 సెంటర్లు మూసివేసి ధర్నాలో పాల్గొన్నారు.

రైతుల గోడు వినండి

(మొదటి పేజీ తరువాయి)

మనోహర్ అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఈ ఏడాది పత్తి, మిర్చితో పాటు అన్ని రకాల పంటలకు ధరల్లేక రైతులు అల్లాడుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశాలపై దృష్టిపెట్టకుండా ఇతర అంశాలపైనే ప్రజలు మభ్య పెడుతున్నారని అన్నారు. మరోవైపు ఇతర దేశాల నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటున్నారని తెలిపారు. మిర్చి రైతులను ఆదుకోవాలంటే క్వింటాళ్‌కు రూ.11,781 కన్నా ధర తగ్గితే ఆదుకుంటామని చెప్పి చంద్రబాబు కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. మిర్చి క్వింటాళ్‌కు రూ.20 వేలు ఇచ్చినా గిట్టుబాటు కాదన్నారు. వై.కేశవరావు మాట్లాడుతూ పంటలకు మద్దతు ధర లేకుంటే కేంద్ర ప్రభుత్వం మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం ద్వారా రైతులను ఆదుకోవాల్సి ఉందన్నారు. కానీ ఈ ఏడాది బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధిని రద్దు చేసిందన్నారు. రాష్ట్రంలో కూడా రూ.300 కోట్లు మాత్రమే ధరల స్థిరీకరణ నిధిని కేటాయించారని తెలిపారు. కోకో రైతు సంఘం నాయకులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి 29 ఏళ్లయినా ఇంతవరకు పూర్తి కాలేదని, రాయలసీమలో హంద్రీనీవా గాలేరు నగరి తదితర కీలకమైన ప్రాజెక్టులను ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఏపి రైతు సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య మాట్లాడుతూ గోదావరి

ధర్నాకు హాజరైన రైతులు

బనకచర్ల ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకు, కూటమి నాయకులకు కమీషన్లు దక్కించుకునేందుకు అని ఎద్దేవా చేశారు. పొగాకు రైతుసంఘం నాయకులు చుండూరు రంగారావు మాట్లాడుతూ మద్దతు ధరల కోసం రైతులు ఉద్యమించాలన్నారు. దేశంలో రాష్ట్ర రైతుల తలసరి ఆదాయం చివరి నుంచి రెండో స్థానంలో ఉందన్నారు. ప్రకృతికి విరుద్ధంగా పాలకులు తీసుకుంటున్న నిర్ణయాలతో పశువులు, పక్షులతో పాటు మానవ మనుగడకే ముప్పు పొంచి ఉందని చెప్పారు. రైతులకు పెట్టుబడులు పెరుగుతుండగా మరోవైపు దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. నల్లమడ రైతుసంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు మాట్లాడుతూ బర్లీ పొగాకు పండించాలని రైతులకు సలహాలిచ్చే ఐటిసి ఇప్పుడు మొఖం చాటేస్తోందని, బర్లీ పొగాకుతో తమకు సంబంధం లేదని పొగాకు బోర్డు అధికారులంటున్నారని విమర్శించారు. ఐటిసి సిఈవో జీతం ఏడాదికి రూ.22 కోట్లు కాగా రైతుల ఆదాయం నెలకు రూ.13 వేలు అని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రైతుసంఘం ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి, వివిధ రైతు సంఘాల నాయకులు సి.హెచ్. వెంకటేశ్వర్లు, చుండూరు రంగారావు, వై.రాధాకృష్ణ, ఎం.హరిబాబు, పి.జమలయ్య, వెంకటరెడ్డి, ఆంజనేయులు, ఎం.సూర్యనారాయణ, హనుమారెడ్డి, మునలయ్య, వివిధ రైతు సంఘాల జిల్లా నాయకులు కంచుమాటి అజయ్ కుమార్, ఉల్లిగడ్డ నాగేశ్వరావు, పచ్చల శివాజీ, వెల్నూరి నరసింహారావు, కొల్లి రంగారెడ్డి, ఈమని అప్పారావు, బైరగాని శ్రీనివాసరావు, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ చిష్టి, మెడికల్ యూనియన్ నాయకులు రాష్ట్ర నాయకులు కుమార్, సలీం ప్రసంగించారు. ఈ సందర్భంగా అన్ని పంటలకు మద్దతు ధరలు కల్పించాలని కోరుతూ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ సునీతకు రైతు సంఘాల నాయకులు సోమవారం సాయంత్రం గుంటూరులో వినతిపత్రాలు అందించారు. రైతుల సమస్యలపై ప్రజానాట్య మండలి కళాకారులు పలు గీతాలను ఆలపించారు.

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు తదితరులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 62 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మండలాల్లో మ్యాపింగ్, పి4, ఇతర సర్వేలలో పురోగతి సాధించాలన్నారు.

ఇంటి నిర్మాణం కోసం వికలాంగురాలు వినతి

20 ఏళ్ల క్రితం తల్లిదండ్రులు మతి చెందారు. సొంత ఇళ్ళు లేదు...నా అనే వాళ్ళు ఎవరు లేరు. తల్లిదండ్రులు చనిపోయినపుడు ఉన్న ఇంటి సమీపంలో తెలిసిన వాళ్ళు ఆదరించారు. పెన్షన్ డబ్బులు తీసుకుని వారే అన్ని చూసుకుంటున్నారు. ఇంటి స్థలం మంజూరు చేసి ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని నరసరావుపేట పట్టణం లోని బాపనయ్య నగర్ కు చెందిన జగతాతి అరుణ జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవించారు. మూడు చక్రాల వాహనం లేకపోవడంతో మరో దివ్యాంగురాలి వాహనంపై వచ్చానని 3 చక్రాల వాహనం కూడా మంజూరు చేయాలని ఆమె వేడుకున్నారు.

5 స్టార్ ఫైనాన్స్ కంపెనీ వేధింపులపై యువతి ఫిర్యాదు

ఇళ్ళు తనఖా పెట్టి కుటుంబ, ఇతర ఖర్చులు నిమిత్తం నరసరావుపేట ఫైవ్ స్టార్ ఫైనాన్స్ కంపెనీలో 4 ఏళ్ల క్రితం భర్త సయ్యద్ బాజీవలి రూ 5 లక్షలు ఋణం తీసుకున్నాడని కరోన సమయంలో భర్త అకాల మరణం చెందాడని అయినప్పటికీ మొత్తం రూ 4.50 లక్షల వరకు చెల్లించానని ఇంకా రూ 8.25 లక్షలు చెల్లించాలని కంపెనీ వారు ఇళ్ళు సీలు వేశారని దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని చిలకలూరిపేట పట్టణం గుర్రాలచావిడికి చెందిన సయ్యద్ ఆయేషా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

పిల్లలు పట్టించుకోవడం లేదని తల్లి ఫిర్యాదు

5 గురు సంతానం అనంతరం 25 ఏళ్ల క్రితం భర్త మతి చెందినప్పటికీ పిల్లలను పెంచి పెద్ద చేసి పెళ్లిళ్లు చేశానని 2 మగ సంతానం కాగా పెద్ద కుమారుడు అమెరికాలో స్థిరపడ్డాడని చిన్న కుమారుడు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నాడని శావల్యాపురం మండలం చిన కంచర్ల గ్రామానికి చెందిన వద్దురాలు దావులూరి వీరమ్మ జిల్లా కలెక్టర్, ఎస్.పి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. శావల్యాపురం, వినుకొండ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ ప్రయోజనం లేదన్నారు.

పింఛను ఇప్పించండి

2 ఏళ్ల క్రితం పక్షవాతంతో కాలు, చెయి పడిపోయాయని చికిత్స పొందినప్పటికీ ప్రయోజనం కలగలేదని ఈ క్రమంలో సదరన్ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు ధ్రువీకరించారని సదరన్ సర్టిఫికెట్ కావాలంటే వైద్యులు రూ 20 వేలు డిమాండ్ చేశారని నరసరావుపేట పట్టణం కంభంపాలెంకు చెందిన సిరివెళ్ల బుజ్జి ఫిర్యాదు చేశారు.

ఫోర్జరీ సంతకంతో తొలగించారని మధ్యాహ్న భోజన కార్మికురాలి ఆవేదన

23 ఏళ్లుగా మధ్యాహ్న భోజన కార్మికురాలిగా బాధ్యతాయుతంగా పని చేశానని కానీ ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఏడాది పేరెంట్ కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు కలిసి ఫోర్జరీ సంతకం చేసి స్వచ్ఛందంగా మానుకున్నట్లు ప్రకటించి మరో మహిళను నియమించారని దీనిపై గతంలో న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించగా ఎంఇఓ -2 విచారణ చేపట్టగా ఫోర్జరీ సంతకం అని తేలిందని అయినప్పటికీ తనకు విధుల్లోకి తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని శావల్యాపురం మండలం వైకల్లు గ్రామానికి చెందిన మధ్యాహ్న భోజన కార్మికురాలు కొర్రపాటి సుబ్బాయమ్మ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

పి4 కార్యాచరణలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర-2047లో భాగంగా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు పి4 విధానం అమలుకు కసరత్తు జరుగుతుందని దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పిలుపునిచ్చారు. నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం సిపిఓ ఆధ్వర్యంలో పి4 కు సంబంధించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ లోని 10 సూత్రాలలో మొదటి సూత్రమైన శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్షిప్ విధానానికి ఉగాది నుంచి శ్రీకారం చుట్టనుందని, ప్రభుత్వం, దాతలు, ప్రజా భాగస్వామ్యంతో పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ఈ విధానం అమలుకానుందన్నారు. సామాజికంగా, ఆర్థికంగా పైనున్న కుటుంబాలు సామాజిక బాధ్యతగా అట్టడుగునున్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా భాగస్వాములను చేయడం పి4 విధానమని దీనిపై ప్రజల సూచనలు తీసుకుంటామన్నారు.

సర్వేలను సకాలంలో పూర్తి చేయాలి

జిల్లాలోని సచివాలయాల పరిధిలో చేపడుతున్న వివిధ రకాల సర్వే ప్రక్రియ రానున్న 3 రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి మండల అధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన వివధ రకాల సర్వేలలో ఏఎన్ఎం లు మినహా మిగిలిన సచివాలయ సిబ్బంది సర్వే ప్రక్రియలలో వినియోగించుకొని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. క్లస్టర్ లక్ష్యాలను ఇచ్చి సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా పిర్యాదులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు.వారాబందీ అమలులో ఉన్న నేపధ్యంలో నీటిని అవసరానికి వినియోగించుకోవాలని త్రాగు నీటికి అధిక ప్రాధ్యానత ఇవ్వాలని ఇదే సమయంలో పంట వేసిన చివరి ఆయకట్టు వరకు నీరు ఇవ్వాలన్నారు. మండల అధికారులు, వ్యవసాయ అధికారులు ముందు చూపుతో అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.

IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE TENALI
OS 80/2023 IA 1566/2024

Between:-
Natakam Bhavani ...Petitioner
V/S
Chappidi Bhramarambha & 4 others ...Respondents

To
R4:- Buduri Hymavathi W/o B.Krishna, D.No.2-14-28, old Club Road, Postal Colony,Vikramarkuni Veedi, Tenali-522201, A.P.
R5:- Kollipara Basava Prasada Lingam, S/o Late K.Rudramurthy, old Club Road, Postal Colony,Vikramarkuni Veedi, Tenali-522201, A.P.

పై నంబరు గల ఫైనల్ డిక్రీ పిటీషనులో 4వ మరియు 5వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు Substitute Service i.e Paper Publication ద్వారా తెలియపరచమని ఆర్డరు వేసినారు. సదరు ఆర్డరు ప్రకారం మీరు ది.17-03-2025వ తేదీన ఉదయం 10-30ని.లకు పై తెల్పిన కోర్టునకు మీరు స్వయముగా గానీ మీ అడ్వకేట్ ద్వారా గానీ హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ:17-03-2025

K.V.L.PRABHAVATHI
Advocate for Petitioner Tenali,
Cell: 9440937885

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ. నెం. 721/2024 ఇన్ ఓ.యస్. 270/2010

బిట్వీన్ :
కరణం జయశ్రీ ... పిటీషనరు
వర్సెస్
బొల్లు శ్రీనివాస్ మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్
టు,
ఆర్4) కొత్త మాధవి, భర్త : కొత్త చంద్రశేఖరరావు, ఆంజనేయస్వామి గుడి దగ్గర, సంగం జాగర్లమూడి, తెనాలి మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు దావాలో ఐ.ఏ. నెం. 721/2024లో మీకు శ్రీ కోరు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 24-3-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 24-3-2025

ఇట్లు
మాదినేని రామ్‌ప్రసాద్,
పిటీషనరు తరఫు న్యాయవాది,
తెనాలి. సెల్: 9246469955

GENERAL NOTICE
IN THE COURT OF THE PRL. CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
S.O.P. No. 19 / 2025

Between:
1)Shaik Mahammed Mastanvalli, S/o.Late Shareef, 2)Shaik Shakeela,D/o.Late Shareef, both are R/o.H.No:11-960-19/2, Dwaraka Nagar, 3rd Line, Gorantala, Guntur, Guntur District-522034. ... Petitioners
And
1State Bank of India rep. by its Manager, Mutyala Reddy Nagar Branch, having its office at 4-15-128/4/1, Amaravathi Main Road, Bharatpet 9th Lane, Guntur City-522007,
2)Infosys limited Rep. by Gopal Singh Rajawat, Corporate Accounting Group, having its office at Plot No.IT-A-001-A-1, Mahindra World City SEZ Teelawas Road, Kalwara, Sanganer, Jaipur, Rajasthan 302037. ...Respondents

పై నెంబర్ యస్.ఓ.పి.లోని పిటీషనర్లకు సోదరుడు అయిన షేక్.అమీర్ బాష గారు జీవించియున్న కాలములో 1వ రెస్పాండెంటు వారి వద్ద బ్యాంకు ఖాతాను కలిగి వుండి మరియు 2వ రెస్పాండెంటువారి సంస్థ నందు ఉద్యోగము చేస్తూ మరణించి నందున అతనియొక్క డెత్ బెనిఫిట్స్‌ను రెస్పాండెంట్ల వద్ద నుండి పొందుటకు వారసత్వ సర్టిఫికేట్ కొరకు దాఖలాచేయగా సదరు పిటీషన్‌లో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉన్నచో తెలుపుకొనవల సినదిగా కొరుచూ శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం **ది.17-03-2025** వాయిదావేసి నారు. కావున ఆరోజున ఉ॥గం॥ **10:30ని॥**లకు పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీతరపు వకీలుగారి ద్వారాగాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీపరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం).
వాయిదా తేది:17-03-2025.

CH.V. SATYANARAYANA,
MANTRI SAI PRAVEEN KUMAR,
Advocates for Petitioner,Guntur,Cell:80197 87611

అధికారుల నిర్లక్ష్యం.. నిండు ప్రాణం బలి

ఆర్‌ఓబి నుంచి ద్విచక్రవాహనం పడి వ్యక్తి మృతి - మరో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - రెంటచింతల

జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మండలంలోని పాల్వాయి గేటు పై ఫ్లై ఓవర్ నుంచి ద్విచక్ర వాహనదారులు పడిపోయిన సంఘటన సోమవారం వేకువజామున చోటు చేసుకుంది. సేకరించిన వివరాలు ఇలా ఉన్నాయి. గోలి గ్రామానికి చెందిన మాచవరపు నాగేశ్వరరావు (40) బాలగాని అమరాంజనేయులు దుర్గి మండలం ముటుకూరు గ్రామ తిరునాళ్లకు వెళ్లి వస్తుండగాగా తెల్లవారుజామున రైల్వే ఫ్లైఓవర్ మీద నుంచి కింద పడిపోయారు. మూడు గంటల పాటు ఆచేతనంగా తీవ్ర గాయాలతో ఉన్న వారిని బహిర్భూమికి వెళ్లేవారు సుమారు ఉదయం 6 గంటల సమయంలో వారిద్దరిని చూసి మాచర్లకు తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం గుంటూరు ఆస్పత్రికి తరలించగా అక్కడ

ప్రమాదం జరిగిన ఫ్లై ఓవర్

చికిత్స పొందుతూ మాచవరపు నాగేశ్వరరావు మృతి చెందారు. నాగేశ్వరావుకు భార్య ఏసమ్మ ముగ్గురు సంతానం ఉన్నారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు రెంటచింతల ఎస్‌ఐ సిహెచ్ నాగార్జున కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని మంచికల్లు నుండి పాలువాయి గేటు వరకు రహదారిని విస్తరించారు. రైల్వేట్రాక్‌పై గడ్డరు వేయడానికి అనుమతింకా రాలేదు. ఆ ప్రదేశమంగా ఖాళీగా ఉంది. అయితే రోడ్డు ఉందనుకుని వాహనంపై వేగంగా వస్తున్న క్రమంలో 40 అడుగుల కిందకు వాహనదార్లు పడిపోయారు. రోడ్డుకు ప్రారంభంలో సూచక బోర్డులుగాని, అడ్డంకులుగాని ఏమీ ఏర్పాటు చేయలేదు. దీంతో ఇప్పటికే పలు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలున్నాయి.

చంద్రయ్య హత్య కేసు సిఐడికి అప్పగింత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో 2022 జనవరి 13 న జరిగిన టిడిపి నాయకుడు తోట చంద్రయ్య హత్య కేసును సిఐడికి ఇవ్వాలని సోమవారం ప్రభుత్వం నిర్ణయించింది. వైసిపి నేతలే తోట చంద్రయ్యను దారుణంగా హతమార్చారని అప్పట్లో టిడిపి ఆరోపించింది. అయితే వ్యక్తిగత కక్షలని అప్పట్లోపోలీసులు త్రోసిపుచ్చారు. గొంతు మీద కత్తి పెట్టి ప్రత్యర్థి పార్టీ నాయకునికి జై కొట్టమంటే చచ్చినా అతనికి జై కొట్టను అని జై తెలుగుదేశం, జై చంద్రబాబు అని ప్రాణాలు వదిలారు తోట చంద్రయ్య. అప్పటి ప్రతిపక్ష నేత తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తోట చంద్రయ్య పాడే మోసారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సష్టించిన తోట చంద్రయ్య హత్యకేసును సిఐడి అప్పగించాలని ప్రభుత్వం ఆదేశించింది. చంద్రయ్య హత్య కేసు ఫైళ్లను వెంటనే పంపాలని జిల్లా ఎస్‌పికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కేసును రీ ఓపెన్ చేయాలని నిర్ణయించారు.

విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం

స్తంభాన్ని ఢీకొట్టిన లారీ - తెగిపడిన మెయిన్ వైర్లు

ప్రజాశక్తి - తెనాలి

విద్యుత్ స్తంభాన్ని లారీ ఢీకొనడంతో మెయిన్ వైర్లు తెగిపోయిన ఘటన రూరల్ గ్రామం కొలకలూరులో సోమవారం రాత్రి జరిగింది. నందివెలుగు గుంటూరు మెయిన్ రోడ్డులో కొలకలూరు జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా ప్రాంగణం ఎదుట లారీ విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొంది. ఘటన ప్రాంతంలో ప్రైవేట్ వ్యక్తులు ఇటుకరాల విక్రయం కొనసాగిస్తున్నారని ఇటుకలోడుతో వచ్చిన లారీ నిలిపే క్రమంలో స్తంభాన్ని ఢీకొన్నట్లు స్థానికులు చెప్తున్నారు. లారీ డ్రైవర్ పరార్ కాగా, విద్యుత్ మెయిన్ వైర్లు తెగి రోడ్డుపై పడ్డాయి. దాదాపు ఎనిమిది గంటల సమయంలో ఘటన జరిగింది. గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా విద్యుత్ శాఖ అధికారులకు జరిగిన ఘటనపై సమాచారం ఇచ్చారు. దీంతో వారు రంగంలోకి దిగి జెసిబి సాయంతో స్తంభాన్ని పక్కకు జరిపి, తెగిపడిన మెయిన్ వైర్లను కూడా సరి చేసే ప్రయత్నంలో ఉన్నారు. అయితే అనుకోకుండా జరిగిన ఘటనతో గ్రామం మొత్తం అంధకారంలో మునిగిపోయింది. విషయం తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. దీనిపై విద్యుత్ అధికారులకు ఫోన్లు చేస్తున్నా స్పందించడం లేదని వాపోతున్నారు. దీనిపై విద్యుత్ డి ఈ ఈ బి అశోక్ కుమార్ వివరణ కోరగా ఘటనపై సమాచారం ఉందని, సిబ్బందిని అప్రమత్తం చేశామని సాధ్యమైనంత త్వరగా విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని చెప్పారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, అంగలకుదురు

టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, తెనాలి మండలం, అంగలకుదురు గ్రామపంచాయతీకి ఈ దిగువ తెల్పిన షెడ్యూల్ దాఖలా సామాన్లు సరఫరా చేయుట కొరకు సీల్డు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది. 14-03-2026వ తేదీ మధ్యాహ్నం 3-00 గం.లకు సీల్డు చేసిన టెండర్లు స్వీకరించబడును.సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3-30 గం.లకు అప్పటికి హాజరు టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే టెండర్లు తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ దాఖలా ధరావత్తులు చెల్లించి రశీదులను టెండర్లకు జతచేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు ఆమోదించబడవు. టెండర్లు తిరస్కరించుటకు లేక ఆమోదించుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు సమయంలో సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	టెండరు వివరములు	ధరావత్తు రూ॥
1.	2025-26 సం॥నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు	1000-00
2.	2025-26 సం॥నకు చేతిపంపు సామాన్లు సరఫరా చేయుటకు	1000-00
3.	2025-26 సం॥నకు స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుటకు	500-00
4.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై స్వీపరుగా పనిచేయుటకు 20 పోస్టులు (1-4-2025 నుండి 31-3-2026 వరకు)	50-00
5.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్‌గా పనిచేయుటకు 1 పోస్టు (1-4-2025 నుండి 31-3-2026 వరకు)	50-00
6.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేయుటకు 1 పోస్టు (1-4-2025 నుండి 31-3-2026 వరకు)	50-00
7.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై శానిటరీ మేస్త్రిగా పనిచేయుటకు 1 పోస్టు (1-4-2025 నుండి 31-3-2026 వరకు)	50-00
8.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై చేతిపంపు మెకానిక్‌గా పనిచేయుటకు 1 పోస్టు (1-4-2025 నుండి 31-3-2026 వరకు)	50-00
9.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు 1 పోస్టు (1-4-2025 నుండి 31-3-2026 వరకు)	
10.	ఎస్.డబ్ల్యు.పి.సి. షెడ్‌కు అవసరమైన సామాన్లు సరఫరా చేయుటకు	500-00

....షరతులు వర్తిస్తాయి....

గమనిక : గ్రామపంచాయతీ నిధులు సమృద్ధిగా వున్నప్పుడు సిఎఫ్‌ఎంఎస్ ఐ.డి. ద్వారా మాత్రమే వేతనములు మరియు బిల్లులు చెల్లించబడును.

(సం॥) బొల్లు అనిల్‌కుమార్,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, అంగలకుదురు.

పురపాలక సంఘ కార్యాలయం పిడుగురాళ్ళ

బహిరంగ వేలం ప్రకటన

Roc No: 47/2016/A1 **తేది: 10.03.2025.**

పురపాలక సంఘ పరిధిలో ఈ దిగువ తెలిపిన మార్కెట్లకు 2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ది. 01.04.2025 నుండి 31-03-2026 వతేదీ అర్ధరాత్రి గం.12.00 ల వరకు అశీలు వసూలు చేసుకొనే హక్కును పొందుటకు ది. 19-03-2025 (బుధవారం) ఉదయం గం. 11.30 లకు పురపాలక సంఘ కార్యాలయములో కమీషనర్ గారిచే లేదా అనుమతి పొందిన అధికారిచే బహిరంగ వేలం నిర్వహించబడును. ఈ క్రింది తెలిపిన గుత్త వివరములలో ఏదైననూ వేలంపాట పెట్టకుండా నిలుపుదల చేయుటకు లేదా వేలం వాయిదా వేయుటకు పూర్తి అధికారము కమీషనర్, పిడుగురాళ్ళ పురపాలక సంఘం వారికి కలదు.

వ సంఖ్య	గుత్త వివరములు	దాఖలు చేయవలసిన ప్రాపర్టీ సర్టిఫికేట్ విలువ (రూ)	ముందుగా చెల్లించవలసిన ధరావత్తు (రూ)	స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ క్రింద చెల్లించవలసిన అద్వాన్సు
1.	కూరగాయల మార్కెట్	3,00,000/-	2,00,000/-	పాట మొత్తముపై 10%
2	సంత్రి మార్కెట్	5,00,000/-	3,00,000/-	పాట మొత్తముపై 10%
3.	చేపలు మాంసము మరియు కబేళా	50,000/-	50,000/-	పాట మొత్తముపై 10%

వేలంపాటలో పాల్గొన్న గుత్తదారులు ధరావతు సొమ్ము మరియు సాల్వెన్సీ సర్టిఫికేట్ సమర్పించిన తదుపరి మాత్రమే వేలములో పాల్గొనవలెను. **వేలం పాటలో పాల్గొనదలచిన గుత్తదారులు, వారు చెల్లించవలసిన 19.03.2025వ తేదీ ఉదయం గం. 10.00 లోపు ధరావత్తు మరియు సాల్వెన్సీ సర్టిఫికేట్లను ది. సమర్పించవలెను. నిర్ణీత సమయము తదుపరి వచ్చిన ధరావత్తు మరియు సాల్వెన్సీ సర్టిఫికేట్లు స్వీకరించబడవు.** వేలంలో పాల్గొను వారందరూ పిడుగురాళ్ళ పురపాలక సంఘముచే ప్రకటించబడిన మార్కెట్ల గజిట్ నోటిఫికేషన్ నెం: 34, తేది. 29.03.2022 లో గల షరతులకు లోబడి పాటలో పాల్గొనవలెను మరియు అందుకు బద్ధులై ఉండవలెను. వెలమునకు సంబంధించి పూర్తి వివరముల కొరకు మునిసిపల్ రెవిన్యూ ఆఫీసర్ / రెవిన్యూ ఇన్స్పెక్టర్ వారిని కార్యాలయము పని చేయు వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

సం॥ పర్వతనేని శ్రీధర్, కమీషనర్
పిడుగురాళ్ళ మునిసిపాలిటి

గ్రామ పంచాయితీ కార్యాలయము, కొప్పురావూరు

టెండరు ప్రకటన

ఆర్ ఓసి నెం .06/2024 **తేదీ: 09-03-2025**

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, కొప్పురావూరు గ్రామ పంచాయితీకి ఈ దిగువ తెల్పిన షెడ్యూల్లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు. టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 18-03-2025వ తేదీ మధ్యాహ్నం గం॥ 3,00ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం॥ 3.30 లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు. షెడ్యూల్లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జత పరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	టెండరు వివరములు	ధరావత్తు రూ॥
01	2025-2026 సం॥ నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	1000-00
02	2025-2026 సం॥ నకు గ్రామ పంచాయితీకి అవసరమగు పిడబ్ల్యు.ఎస్ మరియు చేతిపంపు సామానులు సరఫరా చేయుట	1000-00
03	2025-2026 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	1000-00
04	2025-2026 సం॥నకు టెండరు పద్ధతిపై అటెండర్ కం పంపు ఆపరేటర్లు (2) మనిషి సర్వీసు (1-4-2025 నుండి 31-3-2026)	100-00
05	2025-2026 సం॥నకు టెండరు పద్ధతిపై ఆటో డ్రైవర్ (1) మనిషి సర్వీసు (1-4-2025 నుండి 31-3-2026)	100-00
06	2025-2026 సం॥నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రిషియన్ (1) మనిషి సర్వీసు (1-4-2025 నుండి 31-3-2026)	100-00
07	2025-2026 సం॥నకు టెండరు పద్ధతిపై PWS ఫిట్టర్ కం మోటర్ ఆపరేటర్ (1)మనిషి సర్వీసు (1-4-2025 నుండి 31-3-2026)	100-00
09	2025-2026 సం॥నకు టెండరు పద్ధతిపై PWS ఫిట్టర్ కం ట్యాంక్ ఆపరేటర్ (2) మనిషి సర్వీసు (1-4-2025 నుండి 31-3-2026)	100-00
10	2025-2026 సం॥నకు టెండరు పద్ధతిపై స్వీపర్ కండ్రాయిన్ క్లీనర్ (3) మనిషి సర్వీసు (1-4-2025 నుండి 31-3-2026)	100-00
11	2025-2026 సం॥నకు టెండరు పద్ధతిపై నైట్ వాచర్ (1) మనిషి సర్వీసు (6) (1-4-2025 నుండి 31-3-2026)	100-00 100-00
12	2025-2026 సం॥నకు టెండరు పద్ధతిపై స్వీపర్ (1) మనిషి సర్వీసు (1-4-2025 నుండి 31-3-2026)	100-00

స్థలం కొప్పురావూరు
తేది: 09-03-2025

సం॥ వై.యం.ఎన్.వి.కె.కె రాయలు
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, కొప్పురావూరు

తహశీల్దార్ కిరణ్‌కుమార్‌కు వినతి పత్రం అందిసున్న బాధితులు

చిట్టీల నగదు ఇవ్వటం లేదు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

చిట్టిపాట పూర్తి అయి నెలలు గడుస్తున్న తమకు రావాల్సిన మొత్తం ఇవ్వటం లేదని తహశీల్దార్‌కు విశ్రాంత అధ్యాపకులు పాశం పెదకృష్ణారెడి, గోపవరపు నాగేశ్వరరావు సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. పెదకృష్ణారెడ్డి మాట్లాడుతూ మాచర్ల పట్టణంలో ఎంపిడివో కార్యాలయం ఎదురుగా స్వయంజాత చిట్స్ ప్రైవేటు లిమిటెడ్‌లో చిట్లు వేశానని, వాటికి తాలుకా రూ.10 లక్షలు రావాలని, ఎన్నిసార్లు ఫోన్లు చేసినా సదరు సంస్థ ప్రతినిధులు కాలయాపన చేస్తున్నారని, కార్యాలయం కూడా మూసివేశారని తెలిపారు. మరో బాధితుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ తనకు రూ.5 లక్షలు రావాలని, తమతోపాటు మరికొంత మందికి ఈ విధంగా నగదు రావాల్సి ఉందని వివరించారు. సంస్థ ప్రతినిధులపై చర్యలు తీసుకొని తమకు రావాల్సిన నగదును ఇప్పించాలని కోరారు.

రిక్షాలు అందుకున్న ఎస్టీలతో కలెక్టర్, డిబిఆర్‌సి ప్రతినిధులు

చెత్త సేకరణ మాని వ్యాపారంలోకి రండి

ర్యాగ్ పిక్కర్స్‌కు పల్నాడు కలెక్టర్ సూచన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చెత్తను సేకరించే వృత్తి నుంచి వ్యాపార రంగంలోకి ఎస్టీ యానాదులు మార్పు చెందాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. వేస్ట్ పికర్స్‌కు జీవనోపాధులు మెరుగుపరుచుకునేందుకు రిక్షాబండ్లను దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ సోమవారం అందించి మాట్లాడారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని, కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వం ఉచితంగా విద్యను అందిస్తోందని చెప్పారు. పిల్లలు విద్యావంతులైతే వారికి ఉన్నత జీవితం లభిస్తుందని, తదనంతర తరాలూ ఉత్తమ భవిష్యత్ పొందడానికి మార్గం ఏర్పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, నరసరావుపేట ఏరియా కో-ఆర్డినేటర్ తోకల సాంబయ్య పాల్గొన్నారు.

వర్షపు నీటి నిర్వహణపై కేంద్ర మంత్రి సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జల్ శక్తి అభియాన్ 'జల్ సంచయ్ జన్ భగీదారి'పై దృష్టి సారించి వర్షాన్ని ఒడిసి పట్టుకోవాలని ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకోవాలని తదితర అంశాలకు సంబంధించి దేశవ్యాప్తంగా 80 జిల్లాలలో పురోగతిపై ఆయా జిల్లా కలెక్టర్లు, తదితరులతో వర్చువల్ విధానంలో కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్ సోమవారం సమీక్షించారు. ఈ సమీక్షలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నరసరావుపేటలోని కలెక్టరేట్ నుండి పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా రెవిన్యూ అధికారి ఇ.మురళి, డ్వామా పీడీ సిద్ధలింగ మూర్తి పాల్గొన్నారు.

మాచర్ల, వినుకొండ తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన అనంతరం తహశీల్దార్లకు వినతిపత్రాలు ఇస్తున్న అంగన్వాడీలు, యూనియన్ నాయకులు

ధర్నాకు వెళ్లకుండా అంగన్వాడీలకు అడ్డంకులు

- సిడిపిఒ, సూపర్‌వైజర్ల తీరుకు నిరసన
- తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా, వినతి

ప్రజాశక్తి - మాచర్ల

చలో విజయవాడ వెళుతున్న అంగన్వాడీలపై నిర్బంధాలు పెట్టారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, ఆంధ్రప్రదేశ్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలోని ధర్నా చౌక్‌లో మహాధర్నాకు పిలుపునిచ్చాయి. అతి తక్కువ వేతనాలతో మాతాశిశు సంక్షేమ రంగంలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ ఉత్తర్వులు సవరించడం, మిని సెంటర్లు మెయిన్ సెంటర్లుగా మారుస్తూ ఉత్తర్వులు జారీ, 42 రోజుల సమ్మెకాలపు ఒప్పందాలు అమలు చేయాలని, తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మహాధర్నాను చేపట్టారు. మహాధర్నాలో పాల్గొనేందుకు విజయవాడకు వెళ్లే అంగన్వాడీలను సోమవారం స్థానిక సిడిపిఒ, సూపర్‌వైజర్లు ఇబ్బందులు పెట్టి అడ్డుకున్నారు. దాంతో అంగన్వాడీలు నిరసన తెలియజేస్తు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బండ్ల మహేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయాంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె చేశారన్నారు. ఆ సందర్భంగా ప్రభుత్వానికి, యూనియన్‌కు మధ్య కొన్ని ఒప్పందాలు జరిగాయని, ఆ ఒప్పందాల అమలు, మిగిలిన సమస్యలు పరిష్కారం కోసం చలో విజయవాడకు వెళ్లేందుకు యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర కార్యాలయాలతో పాటు స్థానిక సిఐటియు కార్యాలయంలో కూడా మూకుమ్మడి సెలవు ధరఖాస్తులను అంగవ్వాడీలు ఇచ్చారని తెలిపారు. స్థానిక సిడిపిఒ, సూపర్‌వైజర్లు వీళ్లను విజయవాడకు పోకుండా అడ్డుకునేందుకు అనధికార సెక్టార్ సమావేశాలు ఏర్పాటు చేసి, సమావేశానికి రాకపోతే షోకాజు నోటీసులు ఇస్తామంటూ బెదిరించారని చెప్పారు. కార్మికులకు, ఉద్యోగులకు తమ సమస్యల పరిష్కారం కోసం శాంతీయుతంగా నిరసనలు, ఆందోళనలు నిర్వహించే హక్కు ఉందని, రాజ్యాంగం కల్పించిన ఆ హక్కులను అధికారులు కాలరాయటం అన్యాయమని విమర్శించారు. విజయవాడకు పోలేని అంగన్వాడీ వర్కర్లు సిడిపివో కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తుండగా అక్కడ కూడా ఉండటానికి వీల్లేందంటూ వెళ్లిపోవాలంటూ సిడిపివో సూపర్‌వైజర్ల ద్వారా చెప్పించటంతో వారందరూ తహశీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి ఆందోళన చేయాల్సి వచ్చిందన్నారు. ఈ మేరకు సిడిపివో, సూపర్‌వైజర్లపై తహసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు శోభన్‌కుమార్, అంగన్వాడి యూనియన్ నాయకులు ఉషా, గోవిందమ్మ, సైదమ్మ, విజయ, రంగమ్మ, సువార్త, సిద్ధమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

తమ సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ కార్యాలయంలో అంగన్వాడీలు వినతిపత్రం ఇచ్చారు. యూనియన్ నాయకులు ప్రసన్నాంబ మాట్లాడుతూ పేద గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్స్ అనేక సేవలు అందిస్తున్నారు. అంగనవాడి సెంటర్ల నిర్వహణకు రకరకాల పెట్టుబడులు పెట్టి సెంటర్లో నిర్వహిస్తున్నారని చెప్పారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని చెప్పారు. గతంలో సమ్మె సందర్భంగా 2024 జులైలో వేతనాలు పెంపు ఇతర సమస్యల పరిష్కారం చేస్తానని అప్పటి ప్రభుత్వం చెప్పిందని, చనిపోతే మట్టి ఖర్చులకు రూ.20 వేలు ఇస్తామని చెప్పగా రూ.15 వేలే ఇచ్చారని, ఇతర అంశాలపై జీవోలను ఇవ్వలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో బడ్జెట్ సమావేశాలు సందర్భంగా కూటమి ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో షేక్ షకీల, షేక్ మున్నీ, ఉమా శంకరి, నీరజ, పద్మ, నీలిమ పాల్గొన్నారు.

ఎస్‌కెబిఆర్ కాలేజీలో 13న జాబ్‌మేళా

ప్రజాశక్తి - మాచర్ల

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడాప్ అధ్వర్యంలో జాబ్ మేళను నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఇ.తమ్మాజిరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాచర్ల పట్టణంలోని శ్రీకాసుబ్రహ్మానందరెడ్డి (ఎస్.కే.బి.ఆర్) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 13వ తేదీన జరిగే జాబ్ డ్రైవ్‌ను మాచర్ల నియోజకవర్గ పరిసర ప్రాంత యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఫాక్స్ కాన్, రినిఇవ్స్, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్, ఇన్నోవ్ సోర్స్ వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి విద్యార్హతను బట్టి సుమారు రూ.15 వేల నుండి రూ.35 వేల వరకు ఉండవచ్చని పేర్కొన్నారు. ఈ జాబ్ డ్రైవ్‌కు 10, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, పీజీ ఉత్తీర్ణత సాధించిన 18-35 ఏళ్లవారు తమ బయోడేటా, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్ పోర్ట్ ఫొటోతో నేరుగా హాజరవ్వొచ్చని తెలిపారు. మరింత సమాచారం కోసం ఆర్.కిరణ్ నాయక్ : 7842747682, నన్క్య నాయక్ : 9010585360 సంప్రదించాలని, తొలుత https://naipunyam.ap.gov.in/user-registration వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ పూర్తి కానటువంటి వారికి జాబ్ డ్రైవ్ కేంద్రం వద్ద చేసుకోవచ్చని తెలిపారు.

'యువత పోరు' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలపై బుధవారం చేపట్టనున్న 'యువత పోరు' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు పోస్టర్‌ను నరసరావుపేటలోని వైసిపి కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి మోసం చేసిందన్నారు. గత నెలలో వైసిపి ఫీజు రియంబర్స్మెంట్‌పై ఫీజుపోరు పేరిట నిరసనకు పిలుపునివ్వగానే మంత్రి నారా లోకేష్ రూ.3200 కోట్ల బకాయిలుల్లో రూ.600 కోట్లను విడుదలతో సరిపెట్టారన్నారు. సూపర్-6, నిరుద్యోగ భృతి అంశాలపై బడ్జెట్లో పెట్టకుండా దగా చేస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం వైసిపి కార్యాలయం నుండి కలెక్టరేట్‌కు నిరసన ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తామని, అందరూ పాల్గొనాలని కోరారు.

మహిళల సమస్యలపై చిత్తశుద్ధిలేని పాలకులు

ఐద్వా విమర్శ - మహిళలకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

మహిళలు నేటికీ లైంగిక వేధింపులకు గురవుతున్నారని, దాడులు, వివక్ష కొనసాగుతున్నాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి రజని ఆవేదన వెలిబుచ్చారు. పట్టణంలోని కొత్తపేటలో ఐద్వా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాలులను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పులిపాటి శివ అధ్యక్షత వహించారు. రజని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అయితే పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు తప్పడం లేదని అన్నారు. వీటిని నియంత్రించేందు ప్రభుత్వాలు పటిష్ట చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. మద్యంను ఆదాయవనరుగానే ప్రభుత్వాలు చూస్తున్నాయి గాని దాని వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాని, ఆర్థికంగా చితికిపోతున్నాయని, జనం అనారోగ్యాలకు గురై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారనే విషయాలను విస్మరిస్తున్నాయని అన్నారు. ఎన్నికలప్పుడు చంద్రబాబు సూపర్-6 పతకాలను ప్రకటించినా వాటిని అమలు మాత్రం చేయడం లేదన్నారు. ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె ఉమశ్రీ మాట్లాడుతూ హక్కులు కోసం ఎన్నో దశాబ్ధాల నుండి పోరాడుతున్నా మహిళ సమస్యల పట్ల మాత్రం పాలకులకు చిత్తశుద్ధి లేదని అన్నారు. చట్టాలు చేస్తున్నా వాటిని సరిగా అమలు చేయడం లేదని, సంచలనమైన కేసుల్లోనే స్పందిస్తున్నారని చెప్పారు. డ్వాక్రా గ్రూపుల్లో బ్యాంకుల్లో పొదుపున తీసుకోనివ్వాలని, అభయ హస్తం డబ్బులు తిరిగిఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు డి.విమల మట్లాడారు. ఈ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమములో సుధ, లక్ష్మి సునీత, కృష్ణవేణి, హైమావతి, రాజ్యలక్ష్మి, నవీన పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గుంటుపల్లి రజిని

ఆక్రమణల తొలగింపునకు ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రోడ్ల విస్తరణ, ఆక్రమణల తొలగింపు తప్పనిసరని, నగర ప్రజలు సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. సోమవారం కమిషనర్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి జిఎంసి అధికారులతో కలిసి టిజెపిఎస్ కాలేజి సెంటర్, కంకరగుంట ఆర్‌యుబి, బ్రాడీపేట 1వ లైన్ ప్రాంతాల్లో పర్యటించి, ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.కమిషనర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం అవుతున్నందున ట్రాఫిక్ మళ్లింపులో భాగంగా కంకరగుంట ఆర్‌యుబి ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రాఫిక్ డైవర్షన్‌కు ప్రజలు సహకరించాలని కోరారు. పర్యటనలో ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు పాల్గొన్నారు.

క్లోరిన్ శాంపిల్స్ సేకరించాలి..

వార్డు సచివాలయాల వారీగా త్రాగునీటి సరఫరా జరిగే సమయంలో ప్రతి ఎమినిటి కార్యదర్శి క్లోరిన్ శ్యాంపిల్స్ సేకరించాలని, శ్యాంపిల్స్ రిపోర్ట్ కమిషనర్ చాంబర్‌కి అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం కమిషనర్ నాజ్ సెంటర్‌లోని రిజర్వాయర్ లో తాగునీటి శ్యాంపిల్ పరిశీలించి, క్లోరిన్ శాతాన్ని తనిఖీ చేశారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు.

కంకరగుంట ప్రాంతంలో ఎమ్మెల్యేతో కలిసి పర్యటించిన కమిషనర్

పిజిఆర్ఎస్‌లో సబ్ కలెక్టర్, అధికారులు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 11 అర్జీలు

ప్రజాశక్తి - తెనాలి

డివిజన్‌లోని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించేం దుకు సోమ వారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సందర్శకులు 11 అర్జీలు దాఖలు చేశారు. సబ్ కలెక్టర్ సంజన సింహాతో పాటు వివిధ శాఖల అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యాలయం సూపరింటెం డెంట్ వెల్లడించిన వివరాల ప్రకారం రెవెన్యూ శాఖకు సంబంధించి ఆరు, మున్సిపల్ శాఖకు సంబంధించి మూడు, పోలీస్, విద్యుత్ శాఖకు సంబంధించి ఒక్కో అర్జీ చొప్పున దాఖల య్యాయి. వాటిని సంబంధిత అధికారులకు పంప టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి స్వరూపరాణి, ఎడిఎ ఎన్ ఉషారాణి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జీవ ఇంధనమే భవిష్యత్తు తరాలకు ప్రత్యామ్నాయం

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ గ్రీన్ ఎనర్జీ వ్యవస్థాపకులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

జియో ఇంధనమే భవిష్యత్తు తరాలకు ప్రత్యామ్నాయమని, గ్రీన్ ఎనర్జీపై అందరికీ అవగాహన ఉండాలని ఐఐఎమ్ నాగపూర్ కు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ గ్రీన్ ఎనర్జీ వ్యవస్థాపకులు వైభవ్ డాంగే పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థలో బయో ఫ్యూఎల్,గ్రీన్ ఎనర్జీ ప్రభావం పై ఎఎన్‌యులో జరిగిన సదస్సు లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.భారతదేశ ఆర్థిక వ్యవస్థపై వీటి ప్రభావం ఎలా ఉంటున్నదో అనే అంశాలపై ఈ సమావేశంలో ఆయన చర్చించారు. ఇంధన వనరుల లభ్యతను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తుతరాల వారికి సహజ సిద్ధమైన, ప్రాకృతిక వనరుల నుండి అంటే సహజ వనరులను ఉపయోగించి, పర్యావరణానికి హాని కలిగించకుండా ఇంధనాన్ని ఎలా ఉత్పత్తి చేయవచ్చునో, బయోఫ్యూయల్, గ్రీన్ ఎనర్జీ అనే అత్యంత కీలక అంశాలను ఆయన వివరించారు. కామర్స్, వ్యాపారనిర్వహణ శాస్త్ర పీఠాధిపతి ఆచార్య రామినేని శివరామ్ ప్రసాద్ ఈ సదస్సుకు సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎఎన్‌యు ప్రవేశాల విభాగం సంచాలకులు ఆచార్య పి బ్రహ్మజీ మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణకు జీవ ఇంధనం ఎంతలా పడుతుందో వివరించారు. ఈ సదస్సుకి గౌరవ అతిథులుగా ఎఎన్‌యు తాత్కాలిక ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు,రెక్టార్ ఆచార్య కె రత్న షీలా మణి, ఆర్ట్స్ కామర్స్,లా కళాశాల ప్రచార్యులు ఆచార్య ఎమ్ సురేష్ కుమార్, సైన్స్ కళాశాల ప్రచార్యులు ఆచార్య కె వీరయ్య పాల్గొన్నారు. ఈ సదస్సుకు సంచాలకులుగా ఆచార్య రామినేని శివరామ్ ప్రసాద్, ఆచార్య ఎమ్ సుబ్బారావు, ఆచార్య పి బ్రహ్మజీ వ్యవహరించారు.

త్వరలో 'హ్యాకింగ్' ఓటిటి చిత్రం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

హ్యాకింగ్ మోసాలు దడ పుట్టిస్తున్న నేపథ్యంలో తెనాలికి చెందిన నూతన దర్శకులు నరేష్ దోనే, మణివరన్ "హ్యాకింగ్" నేపథ్యంతో మరో ఓటిటి చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు సిని దర్శకులు దిలీప్ రాజా తెలిపారు. స్థానిక మాపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ రాజా వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్ నేరాలు పోలీసులకు సవాళ్ల విసురుతున్నాయని, హ్యాకింగ్ మోసాలు నేటిసమాజంలో ప్రశ్నర్థకంగా మారనున్న నేపథ్యంలో ఈ కథాంశాన్ని ఎంపిక చేసుకున్నట్లు ఆయన తెలిపారు. చిత్రాన్ని తెలుగు, తమిళ, హింది, కన్నడ, మలయాళ భాషల్లో అనువదిస్తున్నట్లు చెప్పారు. ఖాతాదారులకు తెలియకుండా వారి ఖాతాలు ఆర్థిక మోసాలకు గురవ్వడం, సెల్‌ఫోన్ ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తున్న సైబర్ నేరగాళ్ల పన్నాగం వంటి అంశాలు చిత్రంలోని ప్రధాన కథాంశమని దర్శకులు మణివరన్, నరేష్ దోనే వెల్లడించారు. అనుపమ ఆర్ట్స్ పతాకంపై రూపొం దుతున్న ఈ చిత్రానికి నిర్మాతగా రావూరి సురేష్ బాబు వ్యవరిస్తున్నారని తెలిపారు. సమావేశంలో కాస్ట్యూమ్ డిజైనర్ పట్నాల పార్వతి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా వివా ఐబి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజాశక్తి - పెదకాకాని

పిల్లలపై మానసిక ఒత్తిడిని తగ్గించి, విషయ పరిజ్ఞానం, ఇండిపెండెంట్ థింకింగ్, సెల్ఫ్ లెర్నింగ్ వంటి నైపుణ్యాలను వివాలో అందజేస్తున్నామని చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. సోమవారం నంబూరులోని వివాది స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రేడ్ 1 మరియు గ్రేడ్6 తరగతులకు ప్రవేశిం చనున్న విద్యార్థులను అభినందిస్తూ సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ, చదువులో గొప్పగా రాణించాలంటే విద్యార్థులు సంతోషంగా ఉండాలని అన్నారు. విద్యాప్రమాణాలు మరియు క్రమశిక్షణతో వివా అందించు విద్య వారిని ఇష్టపడి చదువుకునే మార్గంగా నిలుస్తుందని తెలిపారు. చదువుతో పాటు ఇతర అంశాలకూ ప్రాధాన్యతనిస్తూ, ఒత్తిడిలేని అత్యుత్తమ విద్యను వివా అందిస్తుందని అన్నారు. ఐబి విద్యావిధానం అలవరుస్తుందని వివరించారు. వేడుకలో భాగంగా చిన్నారుల ప్రదర్శించిన సాంస్కృతిక, శాస్త్రీయ, ఆధునిక నృత్యాలు, గీతాలు విశేషంగా అలరించాయి. కార్యక్రమములో వివా డైరెక్టర్ లెఫ్టినెంట్ కమాండర్ కె.ఎస్. రావు, ప్రిన్సిపల్ చదలవాడ సరళ, ఐబి ప్రోగ్రాం సంధానర్త కె.మాధవి, జూనియర్ క్యాంపస్ హెడ్ మామిళ్లపల్లి వేదవాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు ఎస్ఆర్ఎంలో డైనమిక్స్ సదస్సు

హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాష్ట్ర ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11న పాపులేషన్ డైనమిక్స్ అండ్ డెవలప్ మెంట్ పై అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆడిటోరియంలో సదస్సు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా సదస్సుకు హాజరవుతున్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సదస్సుకు వివిధ రంగాల ప్రముఖులు. ఐఏ ఎస్ అధికారులు, ప్రభుత్వ కార్యదర్శులు, జనాభా పెరుగుదల, అభివృద్ధి అంశాలకు చెందిన నిపుణులు విచ్చేయనున్నారు. సాయంత్రం 4 గంటలకు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వ అధికారులతో యూనివర్సిటీకి చేరుకుని సదస్సులో ప్రసంగించనున్నారని ప్రణాళికా శాఖ కార్యదర్శి అనంత శంకర్ పేర్కొన్నారు. యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ టీఆర్ పారివేందర్, యూని వర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి. సత్యనారాయణన్, వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరా, రిజిస్ట్రార్ ఆర్ ప్రేమ్ కుమార్లతో పాటు సదస్సు నిర్వహణ కమిటీ చైర్మన్ సదస్సు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

రేపు విజయవాడలో వ్యకాస మహాధర్నా

జయప్రదం చేయాలని నాయకుల పిలుపు

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఉపాధి హామీ వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధనకై విజయవాడలో అలంకార్ సెంటర్ వద్ద ధర్నా చౌక్ లో మార్చి 12వ తేదీన జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని వ్యకాస జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు కోరారు. సోమవారం చిలుమూరులో విజయవాడలో ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ విస్తృతప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాల్లో పనుల్లేక, ఉపాధి అవకాశాలు లేక నిత్యం పొట్ట కూటికోసం ఏం పని దొరికితే ఆ పనికి వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం కంటే బడ్జెట్ తగ్గించిందని బడ్జెట్ పెంచి ఎక్కువ పనులు కల్పించాలని కోరారుమండలంలో అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు జరిపించాలి 300 రూపాయలు వేతనం వారం వారం అందజేయాలి ఇప్పటికే పని చేసిన వారికి వేతన బకాయిలు చెల్లించాలని కోరారు 12వ తేదీన వ్యవసాయ కూలీలు ఉపాధి కూలీలు పేదలు పెద్ద ఎత్తున విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎం అంజయ్య కె ప్రభాకర్ రావురామయ్య బి వెంకటస్వామి ఎన్ మరిదాసు కే బాబురావు పాల్గొన్నారు.

విద్యార్థినులను అభినందిస్తున్న కళాశాల సెక్రెటరీ, ప్రిన్సిపాల్

క్విజ్ పోటీల్లో టిజెపిఎస్ విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కాలేజి ఎంబిఎ విద్యార్థినులు ఈనెల 8, 9 తేదీల్లో మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాల నిర్వహించిన టెక్నో-కల్చరల్-స్పోర్ట్స్ ఫెస్ట్‌లో స్టాక్ మార్కెట్ గేమ్, బిజినెస్ క్విజ్ పోటీల్లో ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి తెలిపారు. ఈ మేరకు పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపిన ఆయా విద్యార్థులను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం, ప్రిన్సిపాల్ అనితాదేవి, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ బి.వి.హెచ్ కామేశ్వరశాస్త్రి అధ్యాపకులు అభినందించారు.

స్ప్రింగ్ ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి

సవాళ్లను ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి ఎప్పుడు సంసిద్ధంగా ఉండాలని, అప్పుడే ఉన్నత విజయాలు సాధించగలమని ప్రముఖ వైద్యులు, నియోనటాలజిస్ట్ జి.కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. భాష్యం ఐఐటి ఫౌండేషన్ అకాడమీ ఆధ్వర్యంలో గోరంట్లలోని రామసేతు క్యాంపస్‌లో సోమవారం జరిగిన స్ప్రింగ్ ఫెస్ట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలు సాధించే క్రమంలో ఒత్తిడి సహజమని, ఆరోగ్యంపై శ్రద్ధవహిస్తూ, ప్రణాళికాబద్ధంగా మీ దినచర్యను రూపొందించుకుంటే దీనిని అధిగమించవచ్చన్నారు. ప్రముఖ గైనకాలజిస్ట్, డాక్టర్ పద్మజ మాట్లాడుతూ విద్యార్థి జీవితం ఎంతో విలువైందని, సెల్‌ఫోన్లు, సోషల్ మీడియా వంటి వాటికి బానిసలు కాకుండా చదువుపై దష్టిసారించాలన్నారు.భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకష్ణ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి భాష్యం విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయన్నారు. అందుకే చదువు మాత్రమే కాకుండా వారికి ఆసక్తి ఉన్న అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ ఒత్తిడి లేని విద్యా విధానానికి నాంది పలికామన్నారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఆమనగంటి శ్రీరాములు సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-గుంటూరు

ఎపి ఎన్‌జిజిఓ అసోసియేషన్ సంఘం బలోపేతం చేసిన నాయకులలో ప్రముఖులైన ఆమనగంటి శ్రీరాములు త్యాగాలు ఎప్పటికి మరువలేనివని సంఘం జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు అన్నారు. ఆమనగంటి శ్రీరాములు 105వ జయంతి సభ స్థానిక ఎన్.జి.జి.ఓ హోమ్ ఆవరణలో సోమవారం నిర్వహించారు. ఈ సభకు నగర అధ్యక్షులు సూరి అధ్యక్షత వహించారు. శ్రీరాములు సంఘానికి చేసిన సేవల గురించి రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షులు డి. వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నాగరాజు, నాయకులు శ్యాంసుందర శ్రీనివాస్, సుకుమార్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు పి.నాగరాజును సత్కరించారు.కార్యక్రమంలో హనుమంత రావు, కోటేశ్వరరావు, పద్మజ, శైలజ, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆమనగంటి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ఎస్సీ కాలనీలో ప్రతిష్టించిన అంబేద్కర్ విగ్రహం

అమరావతిలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి - అమరావతి

అమరావతి గ్రామం, ఎస్సీ కాలనీలో సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామ ఎలిమెంటరీ స్కూల్ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట వేడుక ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవా సమితి నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొని, అంబేద్కర్ ఆశయాలను కొనియాడారు. పేదల పెన్నిధిగా, విద్య విధాతగా, రాజ్యాంగ నిర్మాతగా ఆయన సేవలను స్మరించుకున్నారు.

చెత్తను శుభ్రం చేస్తున్న పంచాయతీ అధికారులు, సిబ్బంది

స్వచ్ఛ సాతులూరు కార్యక్రమం

ప్రజాశక్తి నాదెండ్ల

సాతులూరులో గ్రామంలో స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌లో భాగంగా స్వచ్ఛ సాతులూరు కార్యక్రమాన్ని సోమవారం సాతులూరు గ్రామంలో ప్రారంభించారు నాదెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని విధులు మురుగు కాలవలో శుభ్రం చేయాలనే తలంపుతో రోజుకు ఒక వార్డులో స్వచ్ఛ సాతులూరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సినిమా హాల్ సెంటర్ నుంచి చందవరం సెంటర్ వరకు మెయిన్ రోడ్డుకి ఇరువైపులా శుభ్రం చేస్తూ చెత్తకుప్పలను ఎత్తివేయడం జరిగింది కార్యక్రమంలో సాతులూరు గ్రామ సర్పంచ్ ముసుకు శోభారాణి పంచాయతీ అధికారులు సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

యువత పోరు విజయవంతం చేయండి
బొల్లా బ్రహ్మనాయుడు

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు అన్యాయం జరిగిందని, వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు డిమాండ్ చేశారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు అన్యాయం జరిగిందని, నిరుద్యోగ భృతి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఫీజు రియింబర్స్మెంట్ ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈనెల 12వ తేదీ యువత పోరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులతో కలిసి జిల్లా కలెక్టరుకు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు.

చైతన్య కళా స్రవంతి ఆధ్వర్యంలో జాతీయస్థాయి సినిమా పాటల పోటీలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి:

చైతన్య కళా స్రవంతి సత్తెనపల్లి వారి 46వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన జాతీయ తెలుగు సినిమా పాటల పోటీలు సత్తెనపల్లి పట్టణంలో ఘనంగా జరిగాయి.పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ నందు జరిగిన ఈ కార్యక్రమానికి చైతన్య కళా స్రవంతి గౌరవ సలహాదారు లయన్ ముట్లూరి వెంకయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా రాసంశెట్టి నరసింహారావు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ డైరెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషిలో ఓ కళ ఉంటుంది. ఆ కళని సాధించడానికి ప్రతి ఒక్కరూ నిరంతర కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు పోతుగంటి రామ కోటయ్య, చెంచయ్య, వెంకటసుబ్బయ్య. కళాస్రవంతి అధ్యక్షుడు కమతం శ్రీనివాసరావు. ప్రధాన కార్యదర్శి గుండవరపు అమర్‌నాథ్, ట్రెజరర్ ఎస్. సి.ఎం. సుభాని, మహేష్, బాలరాజు, ఆచారి పాల్గొన్నారు. జాతీయస్థాయి తెలుగు సినిమా పాటల పోటీలలో ప్రథమ బహుమతి మాధవి విజయవాడ, ద్వితీయ బహుమతి కె రామారావు కారంపూడి, తృతీయ బహుమతి కె దుర్గాప్రసాద్ హైదరాబాద్ వారు పొందారు వీరితో పాటు 10 కన్సోలేషన్ బహుమతులు, 15 ప్రత్యేక బహుమతులను ఇవ్వడం జరిగింది కార్యక్రమానికి న్యాయనిర్ణీతగాఏ.విశ్వేశ్వరరావు పిడుగురాళ్ల ,ఎస్ కళాంజలి రాజంపేట, యం.రవి వర్మ నరసరావుపేట వారు వ్యవహరించారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

గాలికుంటు టీకాలు, పశుగణన కార్యక్రమం

ప్రజాశక్తి బెల్లంకొండ: బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో పల్నాడు జిల్లా పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ రామారావు ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు టీకాలు, పశుగణన కార్యక్రమాలను తనిఖీ నిర్వహించారు. గాలికొంటువ్యాధి టీకాలు మార్చ్1వ తారీకు నుండి 31 తారీకు వరకు పశువులకు టీకాలు వేస్తారని డాక్టర్ జి. బాలకష్ణరెడ్డి తెలిపారు. పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. గ్రామంలో సోమవారం 470 పశువులకు టీకా లు వేసినట్ల తెలిపారు. కార్యక్రమంలో బెల్లంకొండ పశు వైద్యులు అరుణ, దేవయ్య, భార్గవ్, నాగార్జున, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, గ్లాసులు ప్లేట్లు పివిసి బ్యానర్లు నిషేధం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి పట్టణంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు గ్లాసులు ప్లేట్లు పివిసి బ్యానర్లు ప్లాస్టిక్ వస్తువులు నిషేధించబడినవని వాటిని వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని మున్సిపల్ కమిషనర్ ఎన్ ఆనంద్ కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం పురపాలక సంఘ కార్యాలయంలో ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు నిషేధం గురించి స్థానిక ప్లాస్టిక్ వస్తువుల హోల్ సేల్ అమ్మకం దారులతో సమావేశం నిర్వహించడమైనది. ఈ సందర్భంగాఆనంద కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు (120 మైక్రానుల కంటే తక్కువ మందం కలవి), ప్లాస్టిక్ షీట్స్, ప్లాస్టిక్ బ్యానర్లు(100 మైక్రానుల కంటే తక్కువ మందం కలవి), థర్మోకోల్స్, ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాసులు, కప్పులు, ప్లాస్టిక్ జెండాలు అమ్మటం ప్రభుత్వము నిషేధించిందని తెలిపారు. ఇందుకు విరుద్ధముగా హోల్ సేల్ వ్యాపారస్తులు ప్లాస్టిక్ వస్తువుల అమ్మకము నిర్వహి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని జరిమానాలు విధిస్తారని తెలియ జేశారు. పై తెలిపిన చర్యల తరువాత కూడా ప్లాస్టిక్ వస్తువుల అమ్మకం నిర్వహిస్తే సదరు వ్యాపార సంస్థలను మూసివేయిం చేందుకు తగుచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో మునిసిపల్ శానిటరీ ఇన్ స్పెక్టర్ యం విజయ సారథి , స్థానిక ప్లాస్టిక్ వస్తువుల హోల్ సేల్ అమ్మకం దారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ సాగుకు మొగ్గు చూపండి

మాట్లాడుతున్న శిక్షకులు సైదయ్య

ప్రజాశక్తి-ఈపూరు

ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ సాగుకు మొగ్గు చూపాలని జిల్లా శిక్షకులు సైదయ్య అన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రం నందు ప్రకృతి వ్యవసాయంపై మండల స్థాయి సమన్వయ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సైదయ్య మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంటుందన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానంతో పెట్టుబడి తగ్గి రైతు మంచి లాభాలు పొందుతారన్నారు. తహశీల్దార్ ఎ నళిని మాట్లాడుతూ ప్రతి రైతు తమ భూమిలో కొంత భాగాన్ని ప్రకృతి వ్యవసాయ విధానంలో కూరగాయలు, ఆకుకూరలు పండించి వినియోగించడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఎంపీడీవో కె ప్రభాకరరావు మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏవో ఆర్ రామారావు మాట్లాడుతూ ప్రతి రైతు వారికున్న మొత్తం భూమిలో పిఎండిఎస్ (నవధాన్య) విధానం ఆచరించాలని దాని ద్వారా భూమిలో వివిధ రకాల సూక్ష్మజీవులు వృద్ధి చెందటం భూమికి కార్బన్ శాతం చేరడంతో పాటు పశువులకు మేతగా ఉపయోగపడుతుందన్నారు. ఏపిఎం రంగారెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు ఇంటి వద్ద ఖాళీ స్థలాలలో కిచెన్ గార్డెన్ ఉండేవిధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీసీలు నరేష్ రెడ్డి,రామారావు, నాగేశ్వరరావు,డివిజన్ మాస్టర్ ట్రైనర్లు తిరుపతిరావు, ప్రకాష్ రావు, భాస్కరరావు, శివలక్ష్మి, యూనిటీ ఇన్చార్జి ఆంజనేయులు పాల్గొన్నారు.

12న వైసిపి యువత పోరు

ప్రజాశక్తి - మాచర్ల :

వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ఈనెల 12న పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో యువత పోరు కార్యక్రమం జరుగుతుందని పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి యువత పోరు పోస్టర్లను పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు, యువతకు తోడుగా వైఎస్ఆర్సీపీ నిలుస్తుందన్నారు. ఈ నెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు నరసరావుపేట లోని వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి యువత పోరు ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనవలసిందిగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోరారు.

పోస్టరు ఆవిష్కరిస్తున్న పిన్నెల్లి, కార్యకర్తలు

యువతను వంచన చేసిన జగన్మోహన్ రెడ్డి
ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తానని యువతను నమ్మించి దారుణంగా మోసం చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి , ఇపుడు మళ్లీ యువత పోరు అనే కార్యక్రమం ద్వారా తిరగి యువతను మోసం చేయడానికి వైసిపి రోడ్డు ఎక్కటం సిగ్గు మాలిన చర్య అని ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ మండిపడ్డారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ఉద్యోగాల కొరకు అన్వేషిస్తూన్నా రని గుర్తు చేశారు. త్వరలో సుమారు 17000 టీచర్ ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. యువత వైసిపి నాయకులు చెప్పే బూటకపు మాటలను నమ్మొద్దని తెలిపారు.

విద్యా సామగ్రిని అందజేస్తున్న శ్రీనివాసరావు

పదో తరగతి విద్యార్థులు పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - యడ్లపాడు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగారావుపాలెంలో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రూ. 5వేల విలువైన పరీక్ష కిట్లను గుంటూరుకు చెందిన డి ఎస్ ఆర్ ఫ్రెండ్ సర్కిల్ తరపున ప్రముఖ అదిటర్ డి.శ్రీనివాసరావు అందచేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అపెక్స్ విద్యాసంస్థల డైరెక్టర్ కె.నాగేశ్వరరావు, రావూరి నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు కె.వి.రామిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజానాయకుడికి-మరణం లేదు
ఆదర్శ కమ్యూనిస్టు, నరిశేటిగురవయ్య 7వ వర్ధంతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి:

రైతు సంఘం ఏపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు, ఎపిసిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సిపిఐ సత్తెనపల్లి నియోజకవర్గ మాజీ కార్యదర్శి,కీర్తిశేషులు కామ్రేడ్ నరిశేటి గురవయ్య మాస్టారు 7వ వర్ధంతి సత్తెనపల్లి పట్టణం లెనిన్ నగర్ లో కామ్రేడ్ గురవయ్య విగ్రహం వద్ద సోమవారం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ప్రజా నాయకుడికి మరణం లేదని, ఆదర్శ కమ్యూనిస్టు నేతగా, పేద ప్రజల గుండెల్లో ఆయన బ్రతికే ఉన్నారని గురవయ్యతో ఉన్న అనుబంధాన్ని సంస్మరణ చేసుకున్నారు. గురవయ్య మాస్టారు కుటుంబ సభ్యులు న్యాయవాది, నరిశేటి వేణు గోపాల్, తాండవ కష్ణ, సుభాషిని, విమల, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చెన్నకేశవ, మన్నెం నరసింహారావు, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, జంపని నరసింహారావు, శ్రీహరి ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మస్తాన్, బాబు, బాబు, రమేషు, తెలుగుదేశం పార్టీ నాయకులు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పూజల వెంకట కోటయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాదంశెట్టి వేదాద్రి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కొల్లా వెంకటేశ్వరరావు, మారూరి లింగారెడ్డి, స్థానిక న్యాయవాదులు కె.వి భాస్కర్ రెడ్డి. దివ్వెల శ్రీనివాసరావు, బంకా సంగీతరావు, గంగూరి అజయ్ కుమార్, కళ్ళం వీర భాస్కర్ రెడ్డి, వేద విద్యా సంస్థల డైరెక్టర్ చింతాడరమేష్, పోట్ల ఆంజనేయులు,ప్రజా ప్రయోజనాల సంఘాలనాయకులు కంబాల ఆనంద్. జి శ్రీనివాసరావు, సీతారామయ్య, కే హనుమంతరావు, తుళ్లూరి నరసింహారావు, బాల చెన్నయ్య , కోవాలి ఆనంద్ రాసయ్య,సిపిఐ, ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, గురవయ్య అభిమానులు,ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. సునీత, బాలకోటేశ్వరరావు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం వడ్డవల్లిలోని మాతశ్రీ మొల్లమాంబ వద్ధాశ్రమంలో వద్ధులకు నరిసేటి తాండవ కష్ణ ఆర్థిక సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ప్లాస్టిక్ సంచులను వాడొద్దు

ప్రజాశక్తి- తాడేపల్లి

అనుమతి లేని ప్లాస్టిక్ సంచులు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్‌టిఎంసి అధికారులు షాపులు, సూపర్ బజార్ యజమానులను హెచ్చరించారు. సోమవారం ఉండవల్లి, తాడేపల్లిలోని వివిధ షాపులు అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వాడకం వద్దు అంటూ ప్రచారం నిర్వహించారు. నిషేధించిన ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్న షాపులు, సూపర్ బజార్ యజమానులకు పెనాల్టీలు విధించారు, కవర్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు,రీసైకిలింగ్ ఉపయోగపడని ప్లాస్టిక్ కవర్‌లు అమ్మకాలు చేసిన వారిపై భవిష్యత్తులో భారీ పెనాల్టీతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

పోస్టరును ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మురుగుడు, సమన్వయకర్త డి వేమారెడ్డి

రేపు 'ఫీజు పోరు' నిరసన

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల 12వ తేదీ బుధవారం వైయస్సార్సీపి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద జరిగే ఫీజు పోరు కార్య క్రమానికి విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైయస్సార్సీపి మంగళగిరి నియోజకవర్గ సమన్వయ కర్త డి వేమారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో పోస్టరును ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు విద్యార్థులకు ఏవైతే హామీలు ఇచ్చారో వాటిని నెరవేర్చాలని కలెక్టరేట్‌లో వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేస్తున్నట్లుగా వారు తెలిపారు. విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి నాయకులు నాలి వెంకటకష్ణ, దామర్ల కుబేర స్వామి, ఆకురాతి రాజేష్, ఎం సుధారాణి, ఈ డేవిడ్ రాజు, సంకే సునీత పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న టిడిపి, జనసేన నాయకులు

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామానికి చెందిన టంకశాల సాయికిరణ్ అనే యువకుడు మూడు నెలల క్రిందట రోడ్డు ప్రమాదానికి గురవడంతో, సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. పరిమిశెట్టి నాగ బాబు అనే బాలుడు అనారోగ్యం బారిన పడి తనకు వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం చేయాలని సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. టంకశాల సాయి కిరణ్‌కు 5లక్షల 75,762 రూపాయలు, పరిమిశెట్టి నాగ బాబుకు రూ.46వేల 962ల చెక్కులను సోమవారం దరఖాస్తు దారులైన లబ్ధిదారులకు, టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, జనసేన తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా అమరాసుబ్బారావు, సామల నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమం లో చిర్రావూరు గ్రామ అధ్యక్షులు కాసరగడ్డ శ్రీనివాసరావు, జనసేన గ్రామ అధ్యక్షులు అంకం ఖాశీ కష్ణ, జనసేన నాయకులు సిహెచ్ లాల్చంద్, టిడిపి నాయకులు పిల్లి రమేష్, మొక్కపాటి ఏసు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల భద్రతే జోసిల్ కంపెనీ లక్ష్యం

బహుమతులు పంపిణీ చేస్తున్న డీజిఎం

జాతీయ భద్రత వారోత్సవాల్లో యాజమాన్యం
పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని డోకిపర్రు జోసిల్ కంపెనీలో 54వ జాతీయ భద్రత వారోత్సవాలు ఈనెల 4వ తేదీన ప్రారంభమై 10న ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమాన్ని ఉద్దేశించి జోసిల్ కంపెనీ సెక్రటరీ డీజీఎం ఫైనాన్స్, కోట రఘురాం మాట్లాడుతూ కార్మికుల భద్రత కొరకు కంపెనీ ముందుంటుందని తెలిపారు. భద్రత అంటే వ్యక్తితో కాకుండా అందరూ కలిసి సమిష్టి కషితో చేస్తేనే అది సాధ్యమవుతుందని తెలిపారు. చేస్తున్న పని అది ఎంత స్థాయిదనేది ముఖ్యం కాదని ఇది ప్రమాదాలు జరగ కుండా భద్రతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. కంపెనీ ఇంజనీరింగ్ విభాగ మేనేజర్ కందుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగ విధులతో పాటు బాహ్య ప్రపంచంలో మనిషి దైనందిన జీవితంలో ఏ పని చేస్తున్నప్పటికీ భద్రతా ప్రాముఖ్యతను ఎప్పటికప్పుడు గుర్తు చేసుకోవాలన్నారు. భద్రత అనే అంశం పైన జూసిల్ కంపెనీలోని సమీప గ్రామాలలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో పలు విభాగాలకు సంబంధించిన వ్యాసరచన పోటీలను, మహిళలకు వంట గదిలో గ్యాస్ పట్ల తీసుకునే అంశాలపైన వ్యాస రచన పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జోసిల్ కంపెనీ అడ్వైజర్స్ రామినేని బెనర్జీబాబు, ఎడ్లపాటి భాను ప్రసాద్, కంపెనీ మేనేజర్ షేక్ జానీ భాష, పలువురు వివిధ విభాగాల ఇంజనీర్స్ సూపర్వైజర్స్ వర్కర్స్ కార్మికులు పాల్గొన్నారు.

జెఎంజె మహిళా కళాశాలలో యువజనోత్సవాలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక జెఎంజె మహిళా కళాశాలలో రాష్ట్రస్థాయి యువజనోత్సవాలు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్, కల్చరల్ కమిటీ కన్వీనర్ డాక్టర్ దాసరి విజయలక్ష్మి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులు, సీనియర్ జర్నలిస్ట్ బొల్లిముంత కృష్ణ మాస్టారు జ్యోతి ప్రజ్వలన చేసి, ఉత్సవాలను ప్రారంభించారు. సోమవారం జానపద, వ్యక్తిగత నృత్యాలు, కథలు, జస్ట్ ఎ మినిట్ పోటీలను నిర్వహించారు. గుంటూరు నుంచి జె.కె.సి కళాశాల విద్యార్థులు, హిందు కళాశాల, ఎసి కళాశాల, టిజెపిఎస్ కళాశాల తెనాలి నుంచి ఎఎస్ఎన్ కళాశాల, గుప్తా, విఎస్ఆర్ అండ్ ఎన్విఆర్ కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలు ఇంగ్లీష్ హెచ్ఒడి డాక్టర్ ఎన్ విమలాదేవి, విజ్ఞాన్ యూనివర్సిటి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కృష్ణ మాస్టారు, కళాశాల సిబ్బంది

నుంచి కె అరుణోదయ, డాన్స్ మాస్టారు జె శ్రీనివాస్ ప్రతిభకనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ కెపి షైనీ, వైస్ ప్రిన్సిపాల్ మేరీ శారద, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ హాస్టల్స్‌లో విద్యార్థుల పడుతున్న కష్టాలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాశం వెంకటేష్ అన్నారు. ఎఐఎస్ఎఫ్ పిలుపు మేరకు స్థానిక గాంధీనగర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తు కార్యాచరణ కరపత్రాలు విడుదల చేసారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా పిజి విద్యార్థులకు శాపంగా మారిన జిఓ నంబరు 77 రద్దు చేయకపోవడం శోచనీయమన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ విద్యార్థులు సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని అన్నారు. పరిష్కారం చూపనిపక్షంలో విద్యార్థులంతా ఏకమై రాష్ట్రవ్యాప్త ఆందోళన లు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివ, ఎఐఎస్ఎఫ్ తెనాలి నియోజకవర్గ నాయకులు రవి, అఖిల్, పొట్లు, తేజ పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి



పెదనందిపాడులో నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - మంగళగిరి

అవిద్య,అంటరానితనం, మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘసంస్కర్త, ఉపాధ్యా యిని, రచయిత్రి, మానవత్వం మూర్తిభవించిన మహా మనీషి సావిత్రిబాయి పూలే అంటూ అని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కొనియాడారు. సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. కేసన మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న తన భర్త మహాత్మా జ్యోతిబా పూలే వద్ద ఓనమాలు దిద్ది, ఉన్నత విద్య నభ్యసించి, భర్త అడుగు జాడల్లో నడుస్తూ, చదువు నేర్పేందుకు కంకణం కట్టుకున్న తొలి భారతీయ ఉపాధ్యాయిని చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, జిల్లా అధ్యక్షులు జంజనం వరప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షులు ఉడత శ్రీనివాసరావు, ముస్లిం మైనారిటీ నాయకులు ఎస్. కే.భాష, ఎస్.డి. జిలాని, ఎస్టి నాయకులు సోమా నాయక్, నాగబాబు,గోపి, దానా గౌడ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు: సావిత్రిబాయి చిత్రపటానికి గ్రంథాలయ నిర్వాహకురాలు పి సుభాషిని, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు గేరా మోహనరావుపూల మాల వేసి నివాళులర్పించారు. మోహనరావు మాట్లాడుతూ ఆమె జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు వి శివయ్య,విశ్రాంత ఉపాధ్యాయులు రమేష్, రవి, మంజుల, రామారావు, ఆనందరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఎఎన్‌యు మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం ఆధ్వర్యములో సావిత్రిబాయి పూలే వర్ధంతి సభకు అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య.ఎం.త్రిమూర్తి రావు ఆధ్యక్షత వహించి మాట్లాడుతూ ఆడబిడ్డల చదువుల కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయురాలని కొనియాడారు. సావిత్రి బాయి పూలే, మహాత్మాజోతిరావు పూలే చిత్రపటాలకు పూల మాలలేశారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సురేష్ కుమార్, సైన్సు కళాశాల ప్రిన్సిపాల్ కె.వీరయ్య, చల్లపల్లి. స్వరూపరాణి, ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ ఎ. ప్రమీలరాణి, ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ గోపికృష్ణ, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్ కుమార్, పాల్గొన్నారు.

దీక్షల్లో కూర్చున్న సిమెంట్ కార్మికులు

సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి - తాడేపల్లి

ప్రభుత్వం పంతాలు, పట్టింపులకు పోకుండా న్యాయమైన సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. కోర్టు తీర్పుల ప్రకారం తమకు న్యాయంగా రావాల్సిన నష్టపరిహారం కోసం కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 97వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో వై రమాదేవి, ఎస్ కె ఇమాంబి, ఈ సారమ్మ, ఎం శివకుమారి, టి దుర్గా భవాని కూర్చున్నారు. దీక్షలను ప్రారంభించిన వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఆర్థిక విధానాల వలన సిమెంట్ ఫ్యాక్టరీ మూతపడిందని తెలిపారు. యాజమాన్యాలకు వందల కోట్ల రూపాయలు ఆదాయం సమకూర్చి పెట్టిన కార్మికులకు రావలసిన బకాయిలు చెల్లించడంలో జాప్యం ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వం కార్మికులు యాజమాన్యంతో చర్చించి సమస్య సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎం ఆశీర్వాదం, ఎన్ సుబ్బారావు, ఎండి రహీముల్లా, డి మాణిక్యాలరావు, ఆర్ ఇస్రాయెల్, ఎస్కే బాషా, బి దానయ్య, కె హగ్గయ్య, ఎండి ఇస్మాయిల్, ఎం శారద, డి బేబీమ్మ, డి రమణ, సామ్రాజ్యం, డి మల్లేశ్వరి, ఎస్కే ఆరిఫ్ పాల్గొన్నారు.

చెన్నకేశవ నగర్‌లో చేపట్టిన డ్రైనేజీ పనులు

వేగవంతంగా డ్రెయినేజీ పనులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలోని చెన్నకేశవ నగర్‌లో సోమవారం ముమ్మరంగా డ్రైనేజీ పనులు చేపట్టారు. సర్పంచ్ బాణావత్ ఖుషి భాయ్ ఆధ్వర్యంలో సెక్రటరీ వివేకానంద చౌరవతో డ్రైనేజ్ కాలువలకు పూడికల తీత వేగవంతంగా జరుగుతున్నది. వర్షాకాలంలో పనులు చేపట్టడానికి మురుగు నీరు, నీరు అధికంగా ఉండటం వలన ప్రస్తుతం పనులు చేపట్టడానికి అనుకూలంగా ఉండటంతో శ్రీకారం చుట్టారు.



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న అంబటి మురళీకృష్ణ

సర్పంచ్ కుటుంబానికి మురళీకృష్ణ పరామర్శ

ప్రజాశక్తి - చేబ్రోలు

ఇటీవల పొన్నూరు రూరల్ మండలం ములుకుదురు గ్రామ సర్పంచ్ కందుల సుబ్బారావు మృతి చెందారు. సోమవారం విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త అంబటి మురళీకృష్ణ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన తన ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతి నిధి ఎందేటి వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకులు వట్టిప్రోలు రంగారావు, ఆకుల రామ్మోహన్‌రావు అమరి నేనీ సాంబ శివరావు , ప్రసాద్, వాసు పాల్గొన్నారు.

కోకో గింజల కొనుగోలు సమస్యను పరిష్కరించండి

కిలోకు రూ.900 ధర కల్పించండి

రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ కార్యాలయం ముందు కోకో రైతుల ధర్నా..

ఉద్యాన శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ సివి హరినాథ్ రెడ్డికి వినతి పత్రం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కోకో గింజల కొనుగోలు సమస్యను పరిష్కరించాలని, కిలో కోకో గింజలకు రూ.900 ధర కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో గుంటూరులోని రాష్ట్ర ఉద్యాన శాఖ కార్యాలయం ముందు కోకో రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఉద్యాన శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ సివి హరినాథ్ రెడ్డికి కోకో రైతులు వినతిపత్రం అందజేశారు. ఏపి రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్,కోకో రైతుల సంఘం నాయకులు బొల్లు రామకృష్ణ, జె.కాశీ బాబు, కోనేరు సతీష్ బాబు, బొళ్ళ వెంకట సుబ్బారావు మాట్లాడారు. కోకో గింజల కొనుగోలు సమస్యను వెంటనే పరిష్కరించకపోతే కోకో రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన చేశారు. కంపెనీలు విదేశాల నుండి కోకో గింజలు దిగుమతి చేసుకున్నామని రైతులను బెదిరిస్తూ, కంపెనీలు సిండికేట్‌గా మారి కోకో గింజల ధరను తగ్గించి వేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కోకో గింజలకు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. కోకో గింజల కొనుగోలు కంపెనీలతో రైతుల సమక్షంలో చర్చలు జరిపి

ఉద్యానశాఖ అదనపు డైరెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతు నాయకులు

కిలో కోకో గింజలకు రూ. 900 ధర కల్పించాలని డిమాండ్ చేశారు. విదేశీ కోకో గింజల దిగుమతులను తక్షణం నిలుపుదల చేయాలని కోరారు. అనంతరం వినతిపత్రం అందజేయగా ఉద్యాన శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ కోకో గింజల కొనుగోలు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కోకో ప్రాసెసింగ్ యూనిట్స్ నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు కంచుమాటి అజయ్ కుమార్, కోకో రైతులు వెలిశెట్టి సోమరాజు,కె.నరేష్ పలువురు కోకో రైతులు పాల్గొన్నారు.

అందుబాటు ధరల్లో నాణ్యమైన చేనేత ఉత్పత్తులు

మొబైల్ వ్యాన్ కౌంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

వస్త్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్, జేసీ

గుంటూరు కలెక్టరేట్ ఆవరణ లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల అమ్మకాల మొబైల్ వ్యాన్ కౌంటర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ, అసిస్టెంట్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్‌తో కలిసి పరిశీలించారు. స్వయం సహాయక సంఘాల మహిళా నేత కార్మికులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేనేత వస్త్రాల మొబైల్ వ్యాన్‌లను పంపిణీ చేశారని, ఉత్పత్తిదారునికి తక్షణ నగదు, ప్రజలకు నాణ్యమైన చేనేత ఉత్పత్తులను చౌకధరలకు అందించాలనే లక్ష్యంతో మధ్యవర్తులు లేకుండా త్వరితగతిన అమ్ముకోవటానికి స్వయం సహాయక సంఘాల మహిళా నేతకార్మికులకు మొబైల్ వ్యాన్‌ను సెర్ప్ పరిధిలోని జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, చేనేత, జౌళి శాఖలు సంయుక్తంగా అందిస్తున్నాయని చెప్పారు.

ఉచిత బస్ సర్వీస్‌లను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

నియోజకవర్గంలో ఉచితంగా ఎలక్ట్రా బస్సుల సేవలు

మంగళగిరిలో ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రా బస్సు సేవలను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి లోకేష్ దృష్టికి వచ్చింది. సిఎస్ఆర్ నిధుల నుంచి బస్సులను సమకూర్చాల్సిందిగా మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ (ఎంఇఐఎల్)ను మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎంఇఐఎల్ ఫౌండేషన్ రూ.2.4కోట్ల విలువైన రెండు అత్యాధునిక ఒలెక్ట్రా 7మీటర్ల ఎలక్ట్రా బస్సులను అందజేసింది. ఈ బస్సుల్లో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డిజిపి ఆఫీసు మీదుగా ఎయిమ్స్‌కు నడుస్తుంది. మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడివరకు నడుస్తుంది. ఎయిమ్స్‌కు వెళ్లే బస్సు ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు, పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7నుంచి రాత్రి 8గంటల వరకు ప్రయాణీకులకు ఉచితంగా సేవలందిస్తుంది. ప్రతి బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో 150 కి.మీ. వరకు నడపగలదు. ఈ బస్సులు అత్యాధునిక సాంకేతికత, సౌకర్యాలు, భద్రత ప్రమాణాలు కలిగి ఉంటుందని ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కెవి ప్రదీప్ తెలిపారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ శాంతా సింగ్, డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. రామకోటి రెడ్డి, బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య, టిడిపి నాయకులు కేశంనేని అనిత, అమరా సుబ్బారావు, వల్లభనేని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించండి

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 290 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ , డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, గంగరాజు , డిఆర్‌ఓ షేక్. ఖాజావలి, ఆర్డిఓ కె.శ్రీనివాసరావు ప్రజల నుండి 290 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు పరిష్కరించిన పిటిషన్లు గుణాత్మకంగా, సహేతుకంగా ఉండాలే లేదా అనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. నిర్దేశిత గడువులోగానే సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను జెసి భార్గవ్‌తేజ

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ , ఇతర అధికారులు

సమీక్షించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిపిఓ శేషశ్రీ, డీఆర్డిఏ, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు విజయలక్ష్మి, శంకర్, ప్రసాద్, డియం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, పంచాయతీ రాజ్ ఎస్.ఈ బ్రహ్మయ్య, డిఎస్ఓ కోమలి పద్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వడ్డీ వ్యాపారి వేధిస్తున్నాడు..

తీసుకున్న అప్పు వడ్డీతో సహా చెల్లించినా వడ్డీ వ్యాపారి వేధిస్తున్నాడని గుంటూరు నెహ్రూ నగర్ 5వ లైన్‌కు చెందిన గూడవల్లి నాగేశ్వరి ఫిర్యాదు చేశారు. షేక్.మీరావలి వద్ద రూ.1.60 లక్షలు అప్పుగా తీసుకున్నానని, దానికి వడ్డీ కలిపి రూ.3 లక్షలు చెల్లించానని తెలియజేశారు. మరో రూ.2లక్షలు ఇస్తేనే ప్రామిసరీ నోటు, చెక్కులు తిరిగి ఇస్తానని వడ్డీ వ్యాపారి బెదిరిస్తున్నాడని ఆమె వాపోయారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదన్నారు. కావున కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని, వ్యాపారి నుంచి ప్రాణరక్షణ కల్పించాలని కోరారు.

రైతుల భూముల్ని ఎండోమెంట్ నుంచి మినహాయించాలి..

వట్టిచెరుకూరు మండలం చముళ్ళమూడి గ్రామం, మేడికొండూరు మండలం జంగంగుంట్ల, మేడికొండ గ్రామాలకు చెందిన రైతులు సాగు చేస్తున్న భూములను ఎండోమెంట్ పరిధి నుంచి మినహాయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ కోరారు. రైతులు ఆయా భూముల్ని మార్కెట్ ధర చెల్లించి కొనుగోలు చేశారని, కానీ 2013లో తెచ్చిన ఎండోమెంట్ చట్టం ప్రకారం ఎండోమెంట్ పరిధిలోకి వస్తుందని ఆన్‌లైన్‌లో ఎక్కించారని, దీంతో రైతులకు బ్యాంకర్లు రుణాలు అపేశారన్నారు. అర్జీ ఇచ్చిన వారిలో ఎం.హనుమంతరావు, కె.నాగేశ్వరరావు, స్టాలిన్ తదితరులున్నారు. అదే విధంగా తుళ్లూరు మండలం, రాయపూడి గ్రామానికి చెందిన 7గురు దళిత రైతుల లంక భూముల్ని అన్యాక్రాంతం చేసి, అక్రమంగా రాయించుకున్న రాయపాటి ఏడుకొండలును శిక్షించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.ఈశ్వరరావు అర్జీ అందచేశారు.

వితంతు పింఛను మంజూరు చేయాలి..

వితంతు పెన్షన్ మంజూరు చేయాలని గుంటూరు, వెంగళరావు నగర్‌కు చెందిన పోలిచెర్ల ఖైరూన్ కలెక్టర్ వినతిపత్రం అందచేశారు. ఏడాది క్రితం నా భర్త అనారోగ్యంతో చనిపోయాడని, అర్హత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నా ఇంత వరకూ మంజూరు కాలేదన్నారు. నా పేరుపై 1.5 ఎకరాల స్థలం ఉందని ఆన్‌లైన్‌లో చూపిస్తుందని సచివాలయ సిబ్బంది చెబుతున్నారని, తనకు ఎలాంటి భూమి లేదన్నారు. కావున తనకు పెన్షన్ ఇప్పించాలని కోరారు.

జిఎంసి గ్రీవెన్స్‌కు 44 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అందించే అర్జీలను అధికారులు బాధ్యతగా, సక్రమంగా పరిశీలించి పరిష్కరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. కమిషనర్ సోమవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, గ్రీవెన్స్ ద్వారా అర్జీలు స్వీకరించారు. తొలుత డయల్ యువర్ కమిషనర్‌కు ఫోన్ ద్వారా 18 ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం జిఎంసి కౌన్సిల్ హాల్లో జరిగిన గ్రీవెన్స్‌లో ప్రజల నుండి నేరుగా 44 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణ వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు జిఎంసి కార్యాలయానికి వస్తున్నారని, అవి స్థానికంగానే పరిష్కారం చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎస్.ఈ. నాగమల్లేశ్వరరావు, డిసిపి సూరజ్, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఉపాసెల్ పిఓ రామారావు, మేనేజర్ బాలాజీ బాష తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిపై కేసు

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

మాజీ సభాపతి దివంగత డాక్టర్ కోడెల శివప్రసాదరావు మరణానికి పరోక్షంగా కారణమైన నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు విజయ సాయిరెడ్డిలు కారకులని నరసరావుపేట పట్టణానికి చెందిన టిడిపి మహిళా నాయకురాలు గంగవరపు చిన్ని సోమవారం నరసరావుపేట రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కోడెల శివప్రసాదరావు నరసరావుపేట, సత్తెనపల్లి పట్టణాల అభివృద్ధిపై చెరగని ముద్ర వేశారన్నారు. రాజకీయంగా వేధింపులకు పాల్పడ్డ ఇరువురిపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

ఔషధాల దుష్ప్రభావంపై హిందూ ఫార్మసీలో వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో ఫార్మకో విజిలెన్స్, ఔషధ దుష్ప్రభావాల రిపోర్టింగ్‌పై సోమవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు హాజరైన కాటూరి మెడికల్ కాలేజీ ప్రొఫెసర్, డాక్టర్ ఎ.మీనాకుమారి మాట్లాడుతూ ఔషధాల మూలంగా వచ్చే దుష్ప్రభావాలను గుర్తించి, సంబంధిత ఏడిఆర్ ఫారంలో వివరాలు

మాట్లాడుతున్న డాక్టర్ మీనాకుమారి

ఎలా నమోదు చేయాలిన, ఆ తరువాత ఏడిఆర్ ఫారంను ఆన్‌లైన్‌గానీ, అందుబాటులో ఉన్న ఫార్మకోవిజిలెన్స్ సెంటర్‌కు ఎలా పంపించాలనే విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో చైర్మన్ జూపూడి రంగ రాజు, సెక్రటరీఅండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం, ఫార్మ్.డి. డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.